మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించండి, ఫ్రీజీ, సబ్స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 109 | కర్నూలు | మంగళవారం 02-06-2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

జనసేన సభకు అనుమతి నిరాకరణ

కారణాలు వెల్లడించిన డీసీపీ

- హైదరాబాద్‌లో జనసేన సభకు పోలీసుల అనుమతి నిరాకరణ
- శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతాయని డీసీపీ వెల్లడి
- ఏపీ నేతల వ్యాఖ్యలతో రాష్ట్రంలో ఉద్రిక్తతలు ఉన్నాయని స్పష్టీకరణ
- పార్కింగ్ సదుపాయం లేకపోవడం కూడా ఒక కారణమని వెల్లడి

జనసేన అధినేత పవన్ కల్యాణ్ హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన సభకు పోలీసులు అనుమతి - మిగతా 2 లో

ప్రపంచ పటంలో ఏపీమా విజయం

వెనుక మూడు కారణాలు

- ★ముంబైలో బ్యాంక్ ఆఫ్ అమెరికా సదస్సులో పాల్గొన్న మంత్రి లోకేష్
- ★సమర్థ నాయకత్వం, వేగవంతమైన పాలనే ఏపీ ప్రగతికి కారణమన్న మంత్రి
- ★డేటా సెంటర్లపై అపోహలు వీడాలి.. ఏఐలో ఏపీని అగ్రస్థానంలో నిలుపుతాం
- ★మూడు ఆర్థిక ప్రాంతాల అభివృద్ధి.. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం

2028 నాటికి అమరావతి ప్రభుత్వ కోర్ నిర్మాణం పూర్తి చేస్తాం సమర్థవంతమైన నాయకత్వం, నిర్ణయాలు తీసుకోవడంలో వేగం వంటి అంశాలు ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ - మిగతా 2 లో

కడుపు మంటతోనే రాష్ట్రంలో వైసీపీ కుట్రలు

తుని సభలో చంద్రబాబు ఫైర్

- తుని నియోజకవర్గంలో పేదల సేవలో సభ
- వైసీపీని ఏకిపారేసిన సీఎం చంద్రబాబు
- సుపరిపాలన చూసి ఓర్వలేకపోతున్నారని విమర్శలు
- నంద్యాలలో వైఎస్ విగ్రహాన్ని ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్తేనని ఆరోపణ
- కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.65,887 కోట్లకు పైగా పెన్షన్లు పంపిణీ చేశామని వెల్లడి

2లో

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలనా యజ్ఞం చేస్తుంటే, ఓటమిని జీర్ణించుకోలేని వైసీపీ నేతలు రాక్షసుల్లా ఆటంకాలు సృష్టిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

చాట్‌జీపీటీ, జెమినీ సాయంతో అమెరికా, ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడులు?

- ★ఏఐ సాయంతో హిబ్రూ భాషలో ఫిషింగ్ మెసేజ్‌లు
- ★ఖీ-35 యుద్ధ విమానాల సమాచారం కోసం జెమినీ వాడకం
- ★క్షిపణులు, డ్రోన్ల నావిగేషన్ సిస్టమ్‌లో ఏఐ సాంకేతికత
- ★అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను టార్గెట్ చేస్తూ ఏఐ వీడియోలు
- ★యూఏఈ, బహ్రెయిన్‌లో అమెజాన్ క్లౌడ్ డేటా సెంటర్లపై డ్రోన్ దాడులు

అమెరికా ఆంక్షలతో సతమతమవుతున్న ఇరాన్.. పశ్చిమ దేశాల సాంకేతికతనే ఆయుధంగా మార్చుకున్నట్లు తెలుస్తోంది. అమెరికా, ఇజ్రాయెల్‌లను లక్ష్యంగా చేసుకోవడానికి ఇరాన్ హ్యాకర్లు ఓపెన్ ఏఐకి చెందిన 'చాట్‌జీపీటీ', గూగుల్‌కు చెందిన 'జెమినీ' వంటి ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మోడళ్లను వాడుకుంటున్నట్లు 'ఫైనాన్షియల్ టైమ్స్' నివేదిక సంచలన విషయాలను బయటపెట్టింది. వీటి - మిగతా 2 లో

ఇరాన్ రాడార్లు డ్రోన్ కంట్రోల్ వ్యవస్థపై అమెరికా భీకరదాడులు

- కువైట్ గగనతలంలోకి వచ్చిన క్షిపణులను అడ్డుకున్న ఎయిర్ డిఫెన్స్
- ఇరు దేశాల దాడులతో 2 శాతం పెరిగిన చమురు ధరలు
- భూగర్భ క్షిపణి టన్నెళ్లను వేగంగా పునరుద్ధరిస్తున్న ఇరాన్

మధ్యప్రాచ్యంలో కాల్పుల విరమణ పొడిగింపు కోసం దౌత్య ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు వేడెక్కాయి. అమెరికా, ఇరాన్ బలగాలు గత వారాంతంలో డ్రోన్లు, క్షిపణులతో పరస్పరం దాడులు చేసుకున్నాయి. ఇరాన్ దూకుడుకు ప్రతిగా 'ఆత్మరక్షణ దాడులు' - మిగతా 2 లో

స్నేహం పేరుతో జరిగే నేరాలను ఉపేక్షించం

- ★ఘజియాబాద్ హత్య ఘటనపై స్పందించిన సీఎం యోగి
- ★స్నేహం ముసుగులో నేరాలకు పాల్పడితే సహించబోమని హెచ్చరిక
- ★మోటార్‌సైకిల్ వివాదంలో సూర్య చౌహాన్ అనే యువకుడి హత్య
- ★నిందితులు, మృతుడు స్నేహితులని పోలీసుల వెల్లడి

స్నేహం లేదా మరే ఇతర వ్యక్తిగత సంబంధాల ముసుగులో జరిగే నేరాలను రాష్ట్ర ప్రభుత్వం - మిగతా 2 లో

తమిళనాడులో పోరు ఇక డీఎంకే, టీవీకే మధ్యే

- తమిళనాడులో రాజకీయ పోరు ఇక డీఎంకే, టీవీకే మధ్య మాత్రమేనని స్పష్టీకరణ
- తనది ప్రజలందరి ప్రభుత్వమని, రాష్ట్ర హక్కుల విషయంలో రాజీపడబోనని హామీ
- హార్స్ ట్రేడింగ్ ఆరోపణలను ఖండిస్తూ, ప్రత్యర్థులపై విమర్శలు
- తాను ముఖ్యమంత్రిని కాదని, ప్రజలకు మొదటి సేవకుడినని వ్యాఖ్య
- తన వస్త్రధారణపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టిన విజయ్

2లో

తమిళనాడులో రాజకీయ పోరు ఇకపై టీవీకే, డీఎంకే మధ్య మాత్రమేనని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, టీవీకే అధినేత విజయ్ అన్నారు. ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తర్వాత సోమవారం తొలిసారిగా

పశ్చిమాసియాలో శాంతికి 'భారత్' ఒక్కటే మార్గం

- ❄పశ్చిమాసియా స్థిరత్వంలో భారత్‌ది కీలక పాత్రన్న ఇజ్రాయెల్ రాయబారి
- ❄భారత్ ఆర్థిక వృద్ధి ద్వారా ఈ ప్రాంతానికి ట్రిలియన్ డాలర్ల లబ్ధి
- ❄భారతీయుల్లో ఇజ్రాయెల్ పట్ల 'క్రేజీ లవ్' ఉందన్న ప్రధాని నెతన్యాహు

భౌగోళిక ఉద్రిక్తతలు, ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో పశ్చిమాసియా ప్రాంతంలో శాంతి భద్రతలను నెలకొల్పడానికి భారతదేశం అత్యంత కీలకమైన పాత్ర పోషించాల్సి ఉందని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజర్ అభిప్రాయపడ్డారు. వేగంగా ఎదుగుతున్న - మిగతా 2 లో

హైదరాబాద్ సభపై పవన్ కల్యాణ్‌కు పొన్నం ప్రభాకర్ అల్టిమేటం

- ❖క్షమాపణ చెప్పాకే అడుగుపెట్టాలని డిమాండ్!
- ❖హైదరాబాద్‌లో జనసేన 'నవనిర్మాణ సభ'
- ❖తెలంగాణ ఏర్పాటును పవన్ తీవ్రంగా వ్యతిరేకించారన్న పొన్నం
- ❖హైదరాబాద్‌లోనే పవన్ ఎందుకు సభ పెడుతున్నారని ప్రశ్న

హైదరాబాద్‌లో జనసేన అధినేత, ఏపీ పవన్ కల్యాణ్ నిర్వహించ తలపెట్టిన 'నవనిర్మాణ సభ'పై తెలంగాణ రవాణా, - మిగతా 2 లో

నెల రోజుల్లోనే ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేలా కొత్త సాంకేతికత తీసుకువస్తాం

- కొమురంబీమ్ జిల్లాలో సీఎం పర్యటన
- కొఠారి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ గృహప్రవేశంలో పాల్గొన్న సీఎం
- రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి పైలాన్ ఆవిష్కరణ

2లో

నెల రోజుల్లోనే ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేలా కొత్త సాంకేతికతను తీసుకువస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కొమురంబీమ్ అసిఫాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి

పవన్ కల్యాణ్‌కు తెలంగాణతో ఏం పని?

- ➢పక్క రాష్ట్ర నేతలు తెలంగాణపై ద్వేషాన్ని వ్యాప్తి చేస్తే ఊరుకోబోమన్న అనిరుధ్ రెడ్డి
- ➢ఏపీలో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగులు వేధింపులకు గురవుతున్నారని ఆవేదన
- ➢బీఆర్ఎస్ పార్టీ ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్న

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి - మిగతా 2 లో

జనసేన సభకు అనుమతి నిరాకరణ..

మొదటిపేజీ తరువాయి – నిరాకరించారు. శేరిలింగంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ సమావేశం నిర్వహించేందుకు అనుమతి ఇవ్వడం లేదని డీసీపీ శ్రీనివాస్ స్పష్టం చేశారు. శాంతిభద్రతల సమస్యలు, పార్కింగ్ సదుపాయం లేకపోవడం వంటి కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. డీసీపీ మీడియాతో మాట్లాడుతూ.. జనసేన ప్రధాన కార్యదర్శి తమను కలిసి సభకు అనుమతి కోరారని తెలిపారు. ఈ సమావేశానికి సుమారు 2,000 మంది కార్యకర్తలు వస్తారని దరఖాస్తులో పేర్కొన్నారని చెప్పారు. అయితే, ఇటీవల ఏపీ నేతలు చేసిన కొన్ని వ్యాఖ్యల కారణంగా తెలంగాణలో ఉద్రిక్త వాతావరణం నెలకొందని తెలిపారు. ముఖ్యంగా ప్రొఫెసర్ నాగేశ్వరరావుపై ఆంధ్రప్రదేశ్‌లో కేసులు నమోదు కావడంతో ఇక్కడి ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సభ నిర్వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చెలరేగే ప్రమాదం ఉందని అన్నారు. దీంతో పాటు, సభకు వచ్చే రెండు వేల మందికి సరిపడా పార్కింగ్ సౌకర్యం లేదని కూడా తెలిపారు. జనసేన నేతలు పార్కింగ్ కోసం ఎఫ్‌సీఐకి చెందిన భూమిని ఉపయోగించుకోవాలని భావించినా, ఆ భూమిపై కోర్టులో కేసులు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తించామని... ఈ కారణాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని, శాంతిభద్రతలకు విఘాతం కలగకూడదనే ఉద్దేశంతో సభకు అనుమతి నిరాకరించినట్లు డీసీపీ స్పష్టం చేశారు.

హైదరాబాద్ సభపై పవన్ కల్యాణ్‌కు పొన్నం ప్రభాకర్ అల్టిమేటం

మొదటిపేజీ తరువాయి – బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పిన తర్వాతే ఇక్కడ సభ పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును గతంలో పవన్ కల్యాణ్ తీవ్రంగా వ్యతిరేకించారని మంత్రి పొన్నం గుర్తుచేశారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు తాను 11 రోజుల పాటు అన్నం ముట్టలేదని పవన్ చెప్పిన విషయాలను ప్రస్తావిస్తూ... అసలు ఏ నైతిక హక్కుతో ఆయన హైదరాబాద్‌లో ఇంత పెద్ద బహిరంగ సభను నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. "తెలంగాణ దృష్టి పడితే కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోతాయి" అంటూ గతంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, భావాలను తీవ్రంగా గాయపరిచాయని పొన్నం మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలపై పవన్ సమాధానం చెప్పి తీరాలన్నారు. తెలంగాణలో రాజకీయ ప్రయోజనాల కోసం, ఇక్కడి ప్రజల మధ్య విభేదాలు సృష్టించి ద్వేషాన్ని నింపేందుకు పవన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీని వెనుక బీజేపీతో పవన్‌కు ఉన్న 'తెరవెనుక ఒప్పందం' స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. ఈ సభ నిజంగా అభివృద్ధి కోసమే అయితే గుజరాత్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు లేదా కేరళలో పెట్టుకోవచ్చు కదా... కేవలం హైదరాబాద్‌లోనే ఎందుకు పెడుతున్నారని మంత్రి ప్రశ్నించారు. ఏపీ ప్రజలు పవన్‌కు బాధ్యతాయుతమైన పదవి ఇచ్చారని, తెలంగాణ రాజకీయాల్లో జోక్యం చేసుకోకుండా... వైజాగ్ స్టీల్ ప్లాంట్ వంటి ఆంధ్రప్రదేశ్ సమస్యలపై దృష్టి పెడితే మంచిదని హితవు పలికారు. పవన్ గనుక క్షమాపణ చెప్పకపోతే తెలంగాణ ప్రజలు ఈ సభను తీవ్రంగా వ్యతిరేకిస్తారని హెచ్చరించారు.ఐ

పవన్ కల్యాణ్‌కు తెలంగాణతో ఏం పని?

మొదటిపేజీ తరువాయి – తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన... అసలు పవన్ కల్యాణ్‌కు తెలంగాణతో ఏం పని? అంటూ సూటిగా ప్రశ్నించారు. ఇటీవల పవన్ కల్యాణ్ తెలంగాణను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు, రాజకీయ కార్యకలాపాలను కాంగ్రెస్ నేత తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా రాజకీయ పార్టీలు పెట్టుకునే, నడుపుకునే హక్కు ఉంటుందని అంగీకరిస్తూనే... పక్క రాష్ట్రాల నాయకులు వచ్చి తెలంగాణపై ద్వేషాన్ని, ప్రతికూలతను వ్యాప్తి చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత రెండు రాష్ట్రాల మధ్య ఇంకా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల విభజన అంశాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రధానంగా ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంకా పనిచేస్తున్న తెలంగాణ ప్రాంత ఉద్యోగులు తీవ్ర వివక్షకు, వేధింపులకు గురవుతున్నారని అనిరుధ్ రెడ్డి ఆరోపించారు. అదే సమయంలో తెలంగాణలో ఉన్న ఆంధ్ర ఉద్యోగులు మాత్రం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్నత స్థానాల్లో సౌకర్యవంతంగా కొనసాగుతున్నారని పేర్కొన్నారు. విభజన సమస్యల వల్ల ఏపీలో చిక్కుకుపోయిన తెలంగాణ ఉద్యోగులందరినీ తక్షణమే వెనక్కి రప్పించేలా తెలంగాణ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ నాయకులు నిరంతరం తెలంగాణను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పిస్తున్నా, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఎందుకు మౌనంగా ఉంటుందో సమాధానం చెప్పాలని అనిరుధ్ రెడ్డి నిలదీశారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో వారు నోరు మెదపడం లేదని విమర్శించారు.

నెల రోజుల్లోనే ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేలా కొత్త సాంకేతికత తీసుకువస్తాం

మొదటిపేజీ తరువాయి – ఈరోజు పర్యటించారు. కోతారి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొన్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి పైలాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, అర్హులైన వారందరూ ఇళ్లను నిర్మించుకోవాలని అన్నారు. నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇళ్లను ఇచ్చినట్లు చెప్పారు. త్వరలో రాష్ట్రం మొత్తంలో ప్రారంభించే ఇళ్లకు ఆదివాసీ ప్రాంతం నుంచే లక్ష ఇళ్లను ప్రారంభిస్తామని అన్నారు.

స్నేహం పేరుతో జరిగే నేరాలను ఉపేక్షించం

మొదటిపేజీ తరువాయి – ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్రంగా హెచ్చరించారు. ఘజియాబాద్‌లో ఇటీవల జరిగిన సూర్య చౌహాన్ హత్య ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఒక బహిరంగ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఘజియాబాద్‌లో జరిగిన ఘటన సమాజానికి ఆందోళన కలిగించే విషయమని యోగి అన్నారు. స్నేహితుడిలా నటిస్తూ ఒక వ్యక్తి ప్రాణాలు తీయడం కేవలం నేరమే కాదు, అది పెద్ద ద్రోహమని అన్నారు. ఇలాంటి కేసుల్లో చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. దోషులకు ఎలాంటి ఉపశమనం లభించదని ఆయన అన్నారు. తప్పుడు మార్గాల్లో వెళుతున్న పిల్లలను సక్రమమార్గంలో మళ్లించలేని తల్లిదండ్రులు పెద్ద తప్పు చేస్తున్నట్లే అన్నారు.

ఏం జరిగింది?

బక్రీద్ రోజున సూర్య చౌహాన్ (19) హత్యకు గురైన విషయం తెలిసిందే. బైక్ నడిపే విషయంలో తగాదా తలెత్తడంతో స్నేహితులే అతడిని హత్య చేశారని పోలీసులు తెలిపారు. ఘజియాబాద్‌లోని ఖోడా ప్రాంతంలోని నవనీత్ విహార్ కాలనీలో ఈ దారుణం చోటుచేసుకుంది. మే 28న స్థానికంగా నివసించే సూర్య చౌహాన్‌పై కొందరు కత్తితో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన అతడిని మొదట స్థానిక ఆసుపత్రికి, ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం నోయిడాలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సూర్య ప్రాణాలు కోల్పోయాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఐదుగురిపై కేసు నమోదు చేశారు. మోటార్‌సైకిల్ నడిపే విషయంలో మొదలైన చిన్న వివాదం పెద్దదిగా మారి, హింసాత్మక ఘర్షణకు దారితీసిందని, ఈ క్రమంలోనే సూర్య చౌహాన్‌పై కత్తితో దాడి చేశారని పోలీసులు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అసద్ పోలీస్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడు. మిగిలిన వారిని పోలీసులు అంతకుముందే అరెస్టు చేశారు.

తమిళనాడులో పోరు

ఇక డీఎంకే, టీవీకే మధ్యే

మొదటిపేజీ తరువాయి – నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో కుటుంబ రాజకీయాలకు ప్రజలు చరమగీతం పాడారని ఆయన వ్యాఖ్యానించారు. తన పాలన ప్రజలందరి కోసం ఉంటుందని, రాష్ట్ర హక్కులు, లౌకికవాదం విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడబోమని హామీ ఇచ్చారు. "రాజకీయంగా చెబుతున్నా, ఇప్పుడు పోటీ కేవలం రెండు పార్టీల మధ్యే. ఒకటి డీఎంకే, మరొకటి టీవీకే. మధ్యలో ఇంకెవరికీ పాత్ర లేదు" అని ఆయన తేల్చిచెప్పారు. తమ పార్టీపై వస్తున్న హార్స్ ట్రేడింగ్ ఆరోపణలను ఖండించిన విజయ్, అధికారం కోల్పోయిన డీఎంకే, అన్నాడీఎంకేలే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. "ఇన్నేళ్లుగా మిమ్మల్ని మోసం చేస్తున్న వారిని కాదని, మీ కోసం పనిచేయడానికి వచ్చిన మీ విజయ్‌ను, మీ అన్నను, మీ తమ్ముడిని ముఖ్యమంత్రిగా కాదు, మీ మొదటి సేవకుడిగా ఎన్నుకున్నారు" అని అన్నారు. తాను అధికారంలోకి వచ్చి కొద్ది వారాలే అయినా, ఆరు నెలలు మౌనంగా ఉంటామని చెప్పిన వాళ్లు ఆరు రోజులు కూడా ఆగలేకపోయారని విమర్శించారు. చివరగా, తాను సూట్ ధరించడంపై వస్తున్న విమర్శలపై స్పందిస్తూ, సూట్ ఎందుకు వేసుకోకూడదని ప్రశ్నించారు.

ప్రపంచ పటంలో ఏపీమా విజయం వెనుక మూడు కారణాలు

మొదటిపేజీ తరువాయి – పటంలో నిలబెట్టాయని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. బ్యాంక్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో ముంబైలో సోమవారం నిర్వహించిన '2026 ఇండియా కాన్ఫరెన్స్'లో ఆయన పాల్గొన్నారు. 'అభివృద్ధికి కొత్త సరిహద్దులు' అనే పేరుతో జరిగిన ఈ సదస్సులో భాగంగా "భారతదేశాన్ని భవిష్యత్తుకు సిద్ధం చేయడం – ఆంధ్రప్రదేశ్ అనుభవం" అనే అంశంపై నిర్వహించిన ఫైర్‌సైడ్ చాట్‌లో లోకేష్ ప్రసంగించారు. కంట్రీ ఎగ్జిక్యూటివ్ విక్రమ్ సాహు సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో లోకేష్, రాష్ట్ర ప్రగతి ప్రస్థానాన్ని, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు.

ప్రగతికి మూడు మూలస్తంభాలు

ఆంధ్రప్రదేశ్ ప్రగతికి ప్రధానంగా మూడు కారణాలు ఉన్నాయని లోకేష్ వివరించారు. "మొదటిది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సమర్థ నాయకత్వం. నగరాలను నిర్మించడంలో, పారిశ్రామిక ఎకోసిస్టమ్‌లను అభివృద్ధి చేయడంలో ఆయనకు ఆయనే సాటి. ఒకప్పుడు సైబరాబాద్‌తో నిరూపించిన ఆయన, ఇప్పుడు అదే దార్శనికతతో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు" అని పేర్కొన్నారు. రెండోది, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అని తెలిపారు. "విశాఖకు గూగుల్ ఏఐ డేటా సెంటర్‌ను తీసుకువచ్చాం. గ్రీన్ స్టీల్ రంగంలో దేశంలోనే అతిపెద్ద ఎఫ్‌డీఐలలో ఒకటైన ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టును కేవలం 17 నెలల్లోనే ప్రారంభించగలిగాం. ఈ వేగమే మమ్మల్ని ఇతర రాష్ట్రాల కంటే భిన్నంగా నిలుపుతోంది" అని అన్నారు. ఇక మూడోది, రాష్ట్రంలో 'డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్' ఉండటమని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షిస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని ఆయన స్పష్టం చేశారు.

ఏఐ, డేటా సెంటర్లే భవిష్యత్తు

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలపడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని లోకేష్ తెలిపారు. "రాష్ట్రవ్యాప్తంగా 6.5 గిగావాట్ల సామర్థ్యంతో మల్టీ గిగావాట్ డిజిటల్ హబ్‌ను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో భాగంగానే కేవలం 13 నెలల్లోనే గూగుల్ డేటా సెంటర్‌ను ఏపీకి తీసుకువచ్చాం. పాలసీ రూపకల్పన, కేబుల్ ల్యాండింగ్ స్టేషన్, భూమి గుర్తింపు వంటి అంశాల్లో సమష్టిగా పనిచేయడం వల్లే ఇది సాధ్యమైంది" అని వివరించారు. డేటా సెంటర్ల ద్వారా కేవలం ఆర్థిక వృద్ధే కాకుండా, పవర్ ఎలక్ట్రానిక్స్, ఎయిర్ కండిషనింగ్ వంటి అనుబంధ పరిశ్రమలు కూడా వస్తాయని, తద్వారా ఉద్యోగ కల్పన పెరుగుతుందని అన్నారు.

డేటా సెంటర్లపై అపోహలు వద్దు

డేటా సెంటర్లపై ప్రజల్లో ఉన్న భయాలను, అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందని లోకేష్ అభిప్రాయపడ్డారు. "కొందరు డేటా సెంటర్లు మంచివంటే, మరికొందరు చెడ్డవంటారు. వాస్తవాలను గణాంకాలతో వివరించాలి. ఉదాహరణకు, ప్రతి ఏటా గోదావరి నుంచి దాదాపు 3 వేల టీఎంసీల నీరు సముద్రంలో వృథాగా కలిసిపోతోంది. మనం నిర్మించాలనుకుంటున్న 6.5 గిగావాట్ల డేటా సెంటర్లకు అవసరమయ్యేది కేవలం ఒక్క టీఎంసీ నీరు మాత్రమే. ఒక గిగావాట్ థర్మల్ పవర్ ప్లాంట్, ఒక గిగావాట్ డేటా సెంటర్ కంటే 7 రెట్లు ఎక్కువ నీటిని వినియోగిస్తుంది. కానీ చర్చంతా డేటా సెంటర్ల గురించే జరుగుతోంది. ఈ విషయాలను యువతకు వివరించి, వారిలో ధైర్యం నింపాలి" అని అన్నారు.

యువతకు నైపుణ్యం, ఉపాధి కల్పనే లక్ష్యం

ఏఐ వల్ల కొన్ని ఉద్యోగాలు మారతాయే తప్ప, ఉపాధి అవకాశాలు తగ్గవని లోకేష్ భరోసా ఇచ్చారు. "ఉద్యోగాలు వెతుక్కునే యువతను కాకుండా, ఉద్యోగాలు సృష్టించే యువతను తయారు చేయడమే మా లక్ష్యం. అందుకే సీఎం చంద్రబాబు నాకు విద్య, ఐటీ శాఖలను కలిపి అప్పగించారు. ఏఐ, మెషిన్ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్ వంటి ఆధునిక సాంకేతికతలకు అనుగుణంగా మన పాఠ్య ప్రణాళికను మారుస్తున్నాం" అని వివరించారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు.

ప్రపంచస్థాయి నగరంగా అమరావతి

చంద్రబాబు ఒకప్పుడు సైబరాబాద్‌ను నిర్మిస్తే, ఇప్పుడు అమరావతిని నిర్మిస్తున్నారని లోకేష్ అన్నారు. "రైతుల నుంచి 33 వేల ఎకరాల భూమిని సేకరించి, పూర్తిస్థాయి గ్రీన్‌ఫీల్డ్ నగరాన్ని నిర్మిస్తున్నాం. 2019లో ప్రభుత్వం మారడంతో పనులు నెమ్మదించినా, ఇప్పుడు మళ్లీ వేగం పుంజుకున్నాయి. 2028 నాటికి ప్రభుత్వ కోర్ సిద్ధమై దేశానికి అంకితం చేస్తాం. ఇప్పటికే విట్, ఎస్ఆర్ఎం వంటి సంస్థలు అక్కడ ఉన్నాయి. బిట్స్ పిలానీ తమ క్వాంటం క్యాంపస్‌ను అమరావతిలోనే నిర్మిస్తోంది. ఇది దేశంలోనే ఒక ప్రపంచ స్థాయి నగర నిర్మాణానికి జరుగుతున్న అద్భుత ప్రయత్నం," అని లోకేష్ తన ప్రసంగాన్ని ముగించారు. రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉన్నప్పుడే దేశం గెలుస్తుందని, ఆశించిన మార్పు కోసం యువత రాజకీయాల్లోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

కడుపు మంటతోనే రాష్ట్రంలో వైసీపీ కుట్రలు

మొదటిపేజీ తరువాయి – అధికారం కోల్పోయిన కడుపు మంటతోనే రాష్ట్రంలో విద్వేషాలు రగిల్చేందుకు అడుగడుగునా కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలోని చామవరంలో సోమవారం జరిగిన 'పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలను ఏకిపారేశారు.

సుపరిపాలన చూసి ఓర్వలేకే కుతంత్రాలు

గత ఐదేళ్ల పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తుంటే, వైసీపీ ఇంకా విధ్వంసాన్ని కొనసాగించే ప్రయత్నంలోనే ఉందని చంద్రబాబు విమర్శించారు. "సుపరిపాలన చూసి ఓర్వలేక గొడ్డలి పార్టీ కుట్రలు చేస్తోంది. వివేకానంద రెడ్డిని గొడ్డలితో నరికి చంపి గుండెపోటు డ్రామా ఆడారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి కోడికత్తి, గులకరాయి నాటకాలతో ప్రజలను మోసం చేశారు. ఇప్పుడు అధికారం కోల్పోయాక కూడా వారి బుద్ధి మారలేదు" అని మండిపడ్డారు. ఇటీవల జరిగిన పలు ఘటనలను ప్రస్తావిస్తూ వైసీపీ కుట్రలను ఆయన ఎండగట్టారు. "పరామర్శకు వెళుతూ సొంత కార్యకర్త సింగయ్యను కారు కింద తొక్కి చంపి పొదల్లో పడేశారు. ఇటీవల కడపకు చెందిన ఓ పాస్టర్‌ను పంపి మాపై హత్యాయత్నం డ్రామా ఆడారు. అంతకుముందు పాస్టర్ ప్రవీణ్ మద్యం తాగి ప్రమాదంలో చనిపోతే, దాన్ని కూడా మాకు అంటగట్టాలని చూశారు. సీసీకెమెరాలతో ఈ కుట్రలు బట్టబయలత్తూయ్యాయి. సాక్షాత్తు తిరుమల కొండపై సాక్షి మీడియా ప్రతినిధులే మద్యం బాటిళ్లు పడేసి అపవిత్రం చేసేందుకు ప్రయత్నించారు. కడపలో పెద్ద దస్తగిరిని ఆస్తుల వివాదంలో వైసీపీ వారే హత్య చేసి, టీడీపీపై నెపం మోపజూశారు. చివరికి నంద్యాలలో రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసింది కూడా వైసీపీ కార్యకర్తే. అందుకే ఆ వార్తను సాక్షి పత్రికలో రాయలేదు. కాకినాడలో దళిత డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీకి వైసీపీ సన్మానాలు చేసింది. ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్న వారి ఆటలు సాగనీయం" అని చంద్రబాబు హెచ్చరించారు.

విధ్వంసం నుంచి ప్రజలకు విముక్తి

జూన్ 4వ తేదీ రాష్ట్ర చరిత్రలో విధ్వంసం నుంచి ప్రజలకు విముక్తి కలిగిన రోజుగా నిలిచిపోతుందని ముఖ్యమంత్రి అన్నారు. "గత పాలనలో ప్రజలు బహిరంగంగా నవ్వాలన్నా భయపడే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆ భయం పోయింది. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి పేదల కోసం పనిచేస్తున్నాం. రూ.10 లక్షల కోట్ల అప్పులున్నా, పెన్షన్లను రూ.1,000 పెంచి రూ.4,000 చేశాం. దివ్యాంగులకు రూ.6,000, ఆరోగ్య పెన్షన్లను రూ.10,000, రూ.15,000కు పెంచాం. 2024 జూలై నుంచి ఇప్పటివరకు రూ.65,887 కోట్లు ఎన్టీఆర్ భరోసా కింద అందించాం. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వడం లేదు," అని చంద్రబాబు వివరించారు. బటన్ నొక్కితే పైశాచిక ఆనందం తప్ప, ప్రజల కష్టాలు తెలియవని, అందుకే ప్రతీ నెలా ఒకటో తేదీన నేరుగా ప్రజల వద్దకే వచ్చి పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు.

సంక్షేమంతో పాటు ఉపాధి, అభివృద్ధి

సంక్షేమంతో పాటు అభివృద్ధి, సుపరిపాలన అందిస్తూనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "23 నెలల్లో 23 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తాం. కాకినాడ సమీపంలో రూ.80 వేల కోట్లతో గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ, అనకాపల్లి వద్ద ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ సిటీ, విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వస్తున్నాయి. పీఎం సేతు కింద ఏటా 25 వేల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తాం. కేంద్ర సహకారంతో విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పునరుద్ధరించాం. ఎన్నో ఏళ్ల కల అయిన విశాఖ రైల్వే జోన్ కూడా సాకారమైంది" అని ముఖ్యమంత్రి ప్రకటించారు. పోలవరం ఎడమ కాలువను జూలైలోగా పూర్తి చేసి విశాఖకు నీరందిస్తామని హామీ ఇచ్చారు.

ఆదర్శ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించడమే లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. "పాఠశాలల్లో సంస్కరణలు తెచ్చి నాణ్యమైన విద్యను అందిస్తాం. ఖరీదైన వైద్యం కోసం అప్పులపాలు కాకుండా 'యూనివర్సల్ హెల్త్ పాలసీ' తెస్తున్నాం. 'సంజీవని' పేరుతో ప్రతి ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేసి, ప్రివెంటివ్, ప్రిడిక్టివ్, క్యూరేటివ్ విధానంలో రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతాం," అని తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ ద్వారా రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలబెడతామని, శ్రీకాకుళం, అమరావతి, తిరుపతి కేంద్రంగా మూడు రీజియన్లను సమానంగా అభివృద్ధి చేస్తామని పునరుద్ఘాటించారు.

దివ్యాంగుడిని ఆప్యాయంగా పలకరించిన చంద్రబాబు

సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించి, పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకే 'పీ4' (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మార్గదర్శులుగా నిలుస్తున్న 'బంగారు కుటుంబాల'తో ఆయన మాట్లాడారు. అనంతరం, వేదిక వద్దకు వచ్చిన ఓ దివ్యాంగ అభిమానిని ఆప్యాయంగా పలకరించి, అతని భుజంపై చేయి వేసి ఫొటో దిగారు. అతనికి ప్రభుత్వ సహకారం అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పి. నారాయణ, ఎమ్మెల్యే యనమల దివ్య, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పశ్చిమాసియాలో శాంతికి 'భారత్' ఒక్కటే మార్గం

మొదటిపేజీ తరువాయి – ఆర్థిక శక్తిగా, బలమైన వాణిజ్య భాగస్వామిగా భారత్ ఈ ప్రాంత ముఖచిత్రాన్ని మార్చేయగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ట్రిలియన్ డాలర్ల వ్యాపారానికి వేదిక

ప్రపంచంలోని అన్ని ప్రధాన వాణిజ్య కూటములతో భారత్ చారిత్రాత్మక ఒప్పందాలను కుదుర్చుకుందని రూవెన్ అజర్ గుర్తుచేశారు. "పశ్చిమాసియా ప్రాంతంలో శాంతిని నెలకొల్పి, తీవ్రవాద శక్తులను అణచివేయగలిగితే.. భారత్ ద్వారా వచ్చే ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు, వస్తు రవాణా వల్ల ఇక్కడి దేశాలన్నీ అద్భుతమైన సంపదను, శ్రేయస్సును అనుభవిస్తాయి. అందుకే ఈ ప్రాంత స్థిరత్వంలో ఢిల్లీ పాత్ర ఎంతో కీలకం" అని ఆయన పేర్కొన్నారు.

భారతీయుల్లో ఇజ్రాయెల్‌పై 'క్రేజీ లవ్'

ఇదే సమయంలో ఇరు దేశాల మధ్య ఉన్న బలమైన దౌత్య బంధాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచవ్యాప్తంగా ఇజ్రాయెల్‌పై విమర్శలు వస్తున్నప్పటికీ.. భారత్ నుంచి మాత్రం తమకు అచంచలమైన ప్రజా మద్దతు లభిస్తోందని చెప్పారు. "భారత్‌లో ఇజ్రాయెల్ పట్ల ఒక అద్భుతమైన క్రేజీ లవ్ ఉంది. ప్రపంచంలో మరే దేశం నుంచి లేనంత మంది ఫాలోవర్లు నాకు ఒక్క భారతదేశం నుంచే ఉన్నారు" అని నెతన్యాహు సంతోషం వ్యక్తం చేశారు.

ఇరాన్ రాడార్లు డ్రోన్ కంట్రోల్ వ్యవస్థపై అమెరికా భీకరదాడులు

మొదటిపేజీ తరువాయి – జరిపామని అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) ప్రకటించగా, ఇది తమపై జరిగిన దాడికి ప్రతీకార చర్యేనని ఇరాన్ స్పష్టం చేసింది. అంతర్జాతీయ జలాల్లో నిఘా పెట్టిన తమ ఎమ్‌క్యూ-1 డ్రోన్‌ను ఇరాన్ కూల్చివేసిందని అమెరికా ఆరోపించింది. దీనికి ప్రతిగా, అమెరికా ఫైటర్ జెట్లు దక్షిణ ఇరాన్‌లోని గోరుక్ ప్రాంతం, క్విష్మ్ ద్వీపంలోని ఇరాన్ రాడార్ వ్యవస్థలు, డ్రోన్ కంట్రోల్ కేంద్రాలపై బాంబుల వర్షం కురిపించినట్లు సెంట్‌కామ్ తెలిపింది. ఈ ఆపరేషన్‌లో ఇరాన్‌కు చెందిన రెండు సూసైడ్ డ్రోన్లను కూడా ధ్వంసం చేశామని, తమ సైనికులకు ఎలాంటి గాయాలు కాలేదని వెల్లడించింది. అమెరికా దాడులకు ప్రతీకారంగా, సరిక్ ద్వీపంపై దాడిలో పాల్గొన్న ఒక అమెరికా వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని క్షిపణులతో దాడి చేసినట్లు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (×=+ఙ) తెలిపింది. మరోవైపు, తమ గగనతలంలోకి ప్రవేశించిన కొన్ని క్షిపణులను గాల్లోనే విజయవంతంగా నాశనం చేసినట్లు కువైట్ సైన్యం ప్రకటించింది. ఈ దాడుల ప్రభావంతో అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 2 శాతం పెరిగి 93.05 డాలర్లకు చేరింది. ఇదిలావుండగా, గత దాడుల్లో ధ్వంసమైన భూగర్భ క్షిపణి టన్నెళ్లను ఇరాన్ వేగంగా పునరుద్ధరిస్తోందని 'సీఎన్ఎన్' తన కథనంలో వెల్లడించింది. శాటిలైట్ చిత్రాల ఆధారంగా, దెబ్బతిన్న 69 టన్నెల్ ప్రవేశ మార్గాల్లో ఇప్పటికే 50 మార్గాలను ఇరాన్ తిరిగి వినియోగంలోకి తెచ్చినట్లు పేర్కొంది. ఈ పరిణామాలు గల్ఫ్ రీజియన్‌లో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి.

చాట్‌జీపీటీ, జెమినీ సాయంతో అమెరికా, ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడులు?



మొదటిపేజీ తరువాయి – సాయంతో ప్రమాదకరమైన మాల్‌వేర్‌లను తయారు చేస్తూ తప్పుడు ప్రచారాలతో సైబర్ యుద్ధానికి తెరలేపినట్లు పేర్కొంది. ఆ కథనం ప్రకారం..

ఫేక్ ప్రొఫైళ్లతో హనీ ట్రాప్

ఇరాన్ సైబర్ ముఠాలు ఏఐ సాంకేతికతతో ఇంటర్నెట్‌లో నకిలీ వ్యక్తులను సృష్టిస్తున్నాయి. ఈ ఫేక్ ప్రొఫైళ్లతో అమెరికా, ఇజ్రాయెల్ రక్షణ రంగ అధికారులతో చాట్ చేస్తూ వారిని నమ్మిస్తున్నాయి. తర్వాత మెల్లగా ప్రమాదకరమైన లింకులను పంపి సిస్టమ్స్‌ను హ్యాక్ చేస్తున్నారు. అంతేకాకుండా ఇజ్రాయెల్ ప్రజలను మోసం చేయడానికి ఏఐ సాయంతో పక్కాగా హిబ్రూ, అరబిక్ భాషల్లో ఫిషింగ్ మెసేజ్‌లు, ఈమెయిళ్లను పంపుతున్నారు. ఈ క్రమంలోనే యూఏఈ కూడా తాము రోజుకు ఐదు లక్షలకు పైగా సైబర్ దాడులను ఎదుర్కొంటున్నామని, అందులో చాట్‌జీపీటీ సాయం ఉన్నట్లు గుర్తించామని ప్రకటించింది.

ఎఫ్-35 యుద్ధ విమానాలపై కన్ను

ప్రముఖ టెక్ కంపెనీలు ఈ దాడులను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నప్పటికీ హ్యాకర్లు కొత్త దారులను వెతుకుతున్నారు. గత ఫిబ్రవరి చివర్లో ఇరాన్‌కు చెందిన 'ఆూు42' అనే హ్యాకర్ల ముఠా గూగుల్ జెమినీ ఏఐ మోడల్‌ను వాడుతున్నట్లు గూగుల్ స్వయంగా గుర్తించింది. అమెరికాకు చెందిన అత్యంత శక్తిమంతమైన 'ఖీ-35' యుద్ధ విమానాలకు సంబంధించిన పరిశోధనలు, సమాచారాన్ని సేకరించడానికి వారు ఈ ఏఐని వాడినట్లు తేలింది. దీంతో అలర్ట్ అయిన గూగుల్, యూట్యూబ్ ఆయా ఖాతాలను నిషేధించాయి.

డ్రోన్లు, క్రూజ్ క్షిపణుల్లోనూ ఏఐ

ఏఐని ఇరాన్ కేవలం కంప్యూటర్ హ్యాకింగ్‌లకే పరిమితం చేయలేదు. రక్షణ రంగంలోనూ దీని వాడకాన్ని భారీగా పెంచేసింది. యుద్ధరంగంలో వేగంగా నిర్ణయాలు తీసుకోవడానికి, డ్రోన్ల గైడెన్స్ సిస్టమ్స్, సముద్ర గర్భంలో లక్ష్యాలను ఛేదించే అండర్ వాటర్ సిస్టమ్స్‌లో ఏఐని వాడుతోంది. ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ తమ క్రూజ్ క్షిపణుల్లో ఏఐ ఆధారిత నావిగేషన్, శత్రువుల రాడార్ల నుంచి తప్పించుకునే ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సామర్థ్యాలు ఉన్నాయని ప్రకటించింది. అలాగే పశ్చిమ దేశాల సైనిక పరిశోధనా పత్రాలను వేగంగా అనువదించి చదవడానికి కూడా ఏఐ ట్రాన్స్‌లేషన్ టూల్స్ వాడుతోంది.

క్లౌడ్ డేటా సెంటర్లపై దాడులు

రాజకీయంగా అమెరికాను దెబ్బతీయడానికి ఏఐ సాయంతో సృష్టించిన నకిలీ వీడియోలను ఇరాన్ నెట్టింట్లో వైరల్ చేస్తోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను అవహేళన చేస్తూ ఇరాన్‌కు మద్దతుగా ఉండేలా ఏఐ వీడియోలను క్రియేట్ చేసిన 'ఎక్స్‌ప్లోజివ్ మీడియా' అనే యూట్యూబ్ ఛానల్‌ను గూగుల్ బ్యాన్ చేసింది. మరోవైపు అమెరికా క్లౌడ్ కంపెనీలు ఇజ్రాయెల్ సైన్యానికి సహకరిస్తున్నాయంటూ ఇరాన్ వాటిని 'దాడి చేయాల్సిన లక్ష్యాలు'గా ప్రకటించింది. ఇందులో భాగంగానే ఏప్రిల్‌లో యూఏఈ, బహ్రెయిన్‌లలో ఉన్న అమెజాన్ వెబ్ సర్వీసెస్‌కి చెందిన రెండు డేటా సెంటర్లపై డ్రోన్లతో దాడులు చేయడం గమనార్హం.

మార్కాపురం జిల్లాలో మొదటి రోజే 100 % పింఛన్లు పంపిణీ జిల్లా కలెక్టర్

మార్కాపురం జూన్ 1 (శ్రీ చక్ర : మార్కాపురం.మొదటి రోజే వంద శాతం పింఛన్ల పంపిణీకి చర్యలు తీసుకోండి. జిల్లా కలెక్టర్ విజయ సునీత ఆదేశం జిల్లాలో మొదటి రోజే వంద శాతం పింఛన్ల పంపిణీకి అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఆదేశించారు. సోమవారం మార్కాపురం పట్టణంలోని పీఎస్ కాలనీ బిలాల్ మసీదు వద్ద ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్కాపురం జిల్లాలో 1.46 లక్షల మంది కి ఈ పింఛన్లు అందజేయడం జరుగుతుందన్నారు. పంపిణీలో నిర్లక్ష్యం వహించకుండా తగిన జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు తెలుగుదేశం నాయకులు, తాళ్లపల్లి సత్యనారాయణ గుంటక సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు పటాన్ ఇబ్రహీం ఇతర మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీ యూత్ ప్రీమియర్ లీగ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యేలు అన్నా,జంకే

మార్కాపురం జూన్ 1 (శ్రీ చక్ర : మార్కాపురం మండలం వేములకోట గ్రామ పంచాయతీ పరిధిలోని వేములపేట గ్రామం నందు వైఎస్సార్సీపీ యూత్ ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు మరియు మార్కాపురం మాజి శాసనసభ్యులు మరియు వైఎస్ఆర్సిపి నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు.జంకే వెంకటరెడ్డి పలువురు వైఎస్ఆర్ పార్టీ నాయకులు తదితర గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టోపీల పంపిణీ

కర్నూలు, జూన్ 01 (శ్రీచక్ర): ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, కిమ్స్ హాస్పిటల్స్ సహకారంతో టోపీల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులకు టోపీలను అందజేసి వేసవి కాలంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులు ఎండ, వానలను లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తుంటారని, వారి సంక్షేమం కోసం ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమని తెలిపారు. తీవ్ర ఎండల ప్రభావం నుంచి రక్షణ పొందేందుకు టోపీలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కిమ్స్ హాస్పిటల్ ప్రతినిధులు సీఈవో డాక్టర్ ఆదిత్య మాట్లాడుతూ, రాయలసీమ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కే శ్రీనువాసులు ఏపీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరినాథ్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ జర్నలిస్టుల ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమని, భవిష్యత్తులో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించేందుకు సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు, జర్నలిస్టులు అవినాష్ చెన్నయ్య శ్రీనాథ్ రెడ్డి ప్రసాద్ రెడ్డి నరసింహ రాజు కెమెరామెన్ ఆంజనేయులు పాల్గొన్నారు.

పట్టాలు ఇచ్చారు హద్దులు మరచారు

కర్నూలు మండల తాహసిల్దార్ రమేష్ బాబుకు వినతి

కర్నూలు, జూన్ 01 (శ్రీచక్ర): కర్నూలు మండలం బీ. తాండ్రపాడు గ్రామంలో ఉన్న సర్వే నెంబర్ 277లో ఇచ్చిన పట్టాలకు లే అవట్ ప్రకారం నంబర్ రాళ్లు పాతి ఇవ్వాలని బీ. తాండ్రపాడు తెలుగుదేశం సీనియర్ నాయకులు పెద్ద లక్ష్మన్న డిమాండ్ చేశారు. గ్రామంలో 2013 సంవత్సరంలో సర్వేనెంబర్ 277లో సుమారు 1200 మందికి అప్పటి ప్రభుత్వం పట్టాలు అందజేశారు. అయితే ఇప్పటివరకు ఆ పట్టాలకు సంబంధించి నంబర్ రాళ్లు పాతలేదన్నారు. ఈ విషయంపై సోమవారం కర్నూలు మండల తాహసిల్దార్ రమేష్ బాబుకు పెద్ద లక్ష్మన్న ఆధ్వర్యంలో గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పెద్ద లక్ష్మన్న మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు నుంచి ప్రజలు వారి పట్టా స్థలానికి సంబంధించిన నంబర్ రాళ్లు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డారని దీనికి కేడిసిసి బ్యాంక్ చైర్మన్ డీ. విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పట్టాలకు నంబర్ రాళ్లు పాతాలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఈ మేరకు అధికారులు వెంటనే నంబర్ రాళ్లు పాతి ఇవ్వాలని పెద్ద లక్ష్మన్న కోరారు. లేనిపక్షంలో అధికారులను ముట్టడి చేసి సమస్య పరిష్కారం అయ్యేంత వరకు ఉద్యమం చేస్తామని వీలైతే సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి సైతం తీసుకొని పోతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ. తాండ్రపాడు కు చెందిన గోపాల్, నాగేశ్వర్ రెడ్డి, విజయ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

నార్వే దేశంలో పర్యటిస్తున్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల, జూన్ 01 (శ్రీచక్ర): నార్వే దేశంలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డిలు పర్యటిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి మహిళా ప్రతినిధి బృందంలో భాగంగా నార్వేలోని ఓస్లో నగరానికి సోమవారం చేరుకున్న సందర్భంగా సహచర పార్లమెంట్ సభ్యులు భరత్ , ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డి లను నార్వే లోని తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఆత్మీయంగా స్వాగతం పలకడం ఆనందంగా ఉందన్నారు.ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కులం, మతం, ప్రాంతం అనే భేదాలు లేకుండా ఒక కుటుంబంలా కలిసి ఉండటం తెలుగుదేశం పార్టీ ప్రత్యేకతఅని, అదే టిడిపి బలం.ప్రజాసేవే లక్ష్యంగా, ఐక్యతే శక్తిగా ముందుకు సాగుతున్న ప్రతి కార్యకర్తకు హృదయపూర్వక అభినందనలుపుతున్నాం అన్నారు. ప్రాంతాలు వేరైనా..మనసులు ఒక్కటే. దేశాలు వేరైనా..తెలుగుదేశం కుటుంబం ఒక్కటే." అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

వైఎస్సార్ విగ్రహం ధ్వంసం హేయమైన చర్య వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఖండన

మార్కాపురం జూన్ 1 (శ్రీ చక్ర): మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత కి వినతి పత్రం అందజేత.నంద్యాల పట్టణంలోని శ్రీనివాస్ సెంటర్‌లో ఉన్న దివంగత ముఖ్యమంత్రి, అమరజీవి, ప్రజానాయకుడు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేయడాన్ని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కేవలం ఒక పార్టీకి చెందిన నాయకుడు కాదు. కులమతాలకు అతీతంగా పేద ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న మహానేత. ఉచిత విద్యుత్, 108, ఆరోగ్యశ్రీ, ఫీజు రీఇంబర్స్‌మెంట్, మైనారిటీలకు 4% రిజర్వేషన్లు వంటి చారిత్రాత్మక పథకాలతో కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపారు. అలాంటి మహోన్నత నాయకుడి విగ్రహాన్ని ధ్వంసం చేయడం అంటే కోట్లాది మంది ప్రజల భావోద్వేగాలను, ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే"అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్యను కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యంపై దాడిగా భావిస్తోందని, శాంతిభద్రతలను కాపాడటంలో ప్రభుత్వం విఫలమవుతోందని ఆయన ఆరోపించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కావడం సమాజానికి మంచిది కాదని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్లు: 1.కఠిన శిక్షలి: ఈ దుర్మార్గానికి పాల్పడిన అసాంఘిక శక్తులను, వారి వెనుక ఉన్న సూత్రధారులను వెంటనే గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలి. 2.పునరుద్ధరణలి: ధ్వంసమైన వైఎస్సార్ విగ్రహాన్ని అదే స్థలంలో ప్రభుత్వ ఖర్చులతో గౌరవప్రదంగా తక్షణమే పునరుద్ధరించాలి.శాంతియుత ఆంధ్రప్రదేశ్‌లో కక్ష సాధింపు, విద్వేష రాజకీయాలకు తావులేదని డాక్టర్ షేక్ మహబూబ్ వలి స్పష్టం చేశారు. ప్రభుత్వం దృష్టికి ఈ అంశాన్ని తీసుకువెళ్లాలని మార్కాపురం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్, తర్లుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ హుస్సేన్, నాయకులు షేక్ అబ్దుల్, షేక్ అల్తాఫ్, షేక్ యాసిన్, సామెల్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ నీ

మార్కాపురం జూన్ 1 (శ్రీ చక్ర): మార్కాపురం.కొన్ని.పేద .కుటుంబాలకు. పేదరికంతో.ఎటువంటి.సహాయం.దొరకక.ఎంతో .బాధపడుతూ ఉన్నటువంటి సమయంలో ఆ కుటుంబాలకు అండగా హోంగార్డు గా పనిచేస్తున్నటువంటి చెన్నుపల్లి కాశయ్య.- ఏ దిక్కు లేని వాడికి ఆ దేవుడే దిక్కు అన్నట్లు పేదరికంతో బాధపడుతున్న ఎన్నో నిరుపేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తూ మానవసేవే మాధవ సేవగా భావిస్తూ పేదవారికి సహాయం చేస్తూ వారికి అండగా నేనున్నాను అంటూ ముందుకు వచ్చి ఆపద సమయంలో ఆదుకోవడానికి సహాయం చేయడానికి ఆ దేవుడు దిగిరాడు పేదవారికి సహాయం చేయడానికి ఆ దేవుడు పంపిన ప్రతిరూపమే మానవుడు అందుకే దైవం మనుష్య రూపేణా అని అంటారు అంటే మానవునికి ఆపద సమయంలో ఆదుకొని సహాయం చేసినప్పుడు ఆ దేవుడిలా దిగి వచ్చావు అని అంటారు అందుకే మానవుడిని దేవునితో పోలుస్తూ దైవం మనుష్య రూపేణా అని అంటారు మనిషి మనిషికి మాత్రమే చేయగలిగినది సహాయం మానవుడు తనకు చాతనైనంత సహాయం చేస్తూ మానవ జన్మను సార్థకం చేసుకుంటూ మానవుడు ఖర్చు పెట్టే ప్రతి రూపాయి పేదవారి చెంతకు చేరాలని ఆశిస్తూ మానవుడు దేవుని హుండీలో వేసే వందలు వేలు లక్షలు కోట్లల్లో 10% శాతం పేదవారికి ఉపయోగిస్తే పేదరికం అనేది ఉండదు అని తెలియజేస్తూ ఇలా ప్రతిరోజు చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలలో భాగంగా నేడు మార్కాపురం జిల్లా పెద్దారవీడు మండలం తోకపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో నివసిస్తున్నటువంటి చింతా సురేష్ మీనా దంపతులకు ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు చింతా సురేష్ గారిది నిరుపేద కుటుంబం రెక్కాడితే కానీ డొక్క ఆరని పరిస్థితి కుటుంబ పెద్ద దిక్కు అయిన చింతా సురేష్ అనారోగ్య కారణాలతో మరణించగా నలుగురి పిల్లలతో కుటుంబ పోషణ భారం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ నివసించడానికి నిలువ నీడ లేక పట్టలతో కప్పిన రేకుల షెడ్డులో నివసిస్తూ ఎండకు వానకు ఇబ్బంది పడుతూ అప్పుల బాధతో వీరికి ఉన్న కొద్దిపాటి స్థలంలో ఇంటి నిర్మాణం ఆగిపోయి ఆర్థిక ఇబ్బందులతో బ్రతుకు జీవనం దుర్లభంగా మారడంతో ఎవరైనా దాతలు ఆర్థిక సహాయం చేయమని ప్రజా ప్రతిభ వార్త పేపర్లో వచ్చిన వార్తకు అందించి వెంటనే మార్కాపురం పట్టణం శివాలయం గుడి పూజారి అయినటువంటి వేలూరి ఆంజనేయ శర్మ సాయి జాహ్నవి దంపతుల ఆర్థిక సహకారంతో చింతా సురేష్ కుటుంబానికి బియ్యము నిత్యవసర సరుకులు మూడు వేల(3000/-) రూపాయల నగదు అంద చేసినారు ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించిన వేలూరి ఆంజనేయ శర్మ సాయి జాహ్నవి గార్లకు చింతా సురేష్ కుటుంబం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు ఎవరైనా దాతలు చింతా సురేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేయాలన్నచో 9603580633, 9160665953 నెంబర్లను సంప్రదించవలసినదిగా కోరడమైనది ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమంలో కాయ కాకుల మల్లిఖార్జునరావు మరియు హోంగార్డ్ చెన్నుపల్లి కాశయ్య పాల్గొన్నారు.

డీఎస్సీ బాధితులకు న్యాయం చేయాలి

యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి

కర్నూలు, జూన్ 01 (శ్రీచక్ర): రాష్ట్రంలో నిర్వహించిన డీఎస్సీ నియామకాల ప్రక్రియలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలు, అక్రమాలు మరియు అర్హులైన అభ్యర్థులకు జరిగిన అన్యాయాలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ డీఎస్సీ బాధితురాలు షేక్ హసీనాబీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి, బుట్టా ప్రతుల్ కలిసి సోమవారం కర్నూలు జిల్లా కలెక్టర్ ఏ. సిరికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా షేక్ హసీనాబీ మాట్లాడుతూ డీఎస్సీ పరీక్షలో అర్హత సాధించి అన్ని దశలను విజయవంతంగా పూర్తి చేసినప్పటికీ చివరి దశలో తనకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయ్యాక ఉద్యోగం వచ్చినట్లు సమాచారం అందినా, అనంతరం ఎలాంటి కారణం చెప్పకుండా నియామక పత్రం ఇవ్వకపోవడం బాధాకరమని తెలిపారు. తనలాంటి ఎన్నో మంది అభ్యర్థులు అన్యాయానికి గురయ్యే అవకాశముందని పేర్కొంటూ నిష్పక్షపాత విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. అనంతరం కాటసాని శివ నరసింహారెడ్డి మాట్లాడుతూ లక్షలాది నిరుద్యోగ యువత భవిష్యత్తుకు సంబంధించిన డీఎస్సీ నియామకాల ప్రక్రియపై రాష్ట్రవ్యాప్తంగా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. మెరిట్ జాబితాల వెల్లడిలో పారదర్శకత లేకపోవడం, ఎంపిక ప్రక్రియపై సందేహాలు నెలకొనడం, అర్హులైన అభ్యర్థులకు అవకాశాలు దక్కకపోవడం వంటి అంశాలు యువతలో తీవ్ర ఆందోళనకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రశ్నాపత్రాల నిర్వహణ, ఫేక్ సర్టిఫికెట్ల వినియోగం, మెరిట్ ఎంపిక విధానం, ఉద్యోగాల కేటాయింపులో జరిగినట్లు వస్తున్న ఆరోపణలపై సీబీఐ లేదా ఇతర కేంద్ర దర్యాప్తు సంస్థలతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తప్పులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని అర్హత కలిగిన ప్రతి అభ్యర్థికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. డీఎస్సీ నియామకాలపై నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసేందుకు ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం సమర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగ యువత, విద్యార్థులతో కలిసి భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. "డీఎస్సీ బాధితులకు న్యాయం చేయాలి", "డీఎస్సీ అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలి", "నిరుద్యోగ యువత భవిష్యత్తుతో చెలగాటమాడవద్దు", "అవినీతికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా యువజన విభాగ అధ్యక్షులు ఎద్దుల శివారెడ్డి, జిల్లా కార్యదర్శి మధు, ఎమ్మిగనూరు యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహ్మద్, కోడుమూరు యువజన విభాగ అధ్యక్షులు ఎం.కే. వెంకటేష్, పాణ్యం యువజన విభాగ అధ్యక్షులు దుర్గ, పత్తికొండ యువజన విభాగ అధ్యక్షులు అశోక్ కుమార్ రెడ్డి, పాణ్యం పబ్లిసిటీ విభాగ అధ్యక్షులు సాయి, ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బనవాసి బసిరెడ్డి తదితరులు పాల్గొని బాధితులకు సంఘీభావం తెలిపారు. డీఎస్సీ బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు, నియామకాలలో జరిగిన ప్రతి అవకతవకపై నిజాలు వెలుగులోకి వచ్చే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ నాయకులు స్పష్టం చేశారు.

బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు రూ.22 లక్షల డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా లెటర్ ఆఫ్ క్రెడిట్

జిల్లా కలెక్టర్ చొరవతో సాకారమైన వైద్య సహాయం

నంద్యాల, జూన్ 01 (శ్రీచక్ర): చాగలమర్రి మండలానికి చెందిన లక్ష్మి ధన్సిక అనే చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ (స్టెమ్ సెల్ థెరపీ) చికిత్సకు రాష్ట్ర ప్రభుత్వం డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్, సీఈఓ ద్వారా లెటర్ ఆఫ్ క్రెడిట్ మంజూరు చేయడం పట్ల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం పీజీఆర్ఎస్ హాలులో చిన్నారి చికిత్స కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.22 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ పత్రాన్ని కలెక్టర్ చిన్నారి తల్లిదండ్రులకు అందజేశారు. చిన్నారి లక్ష్మి ధన్సికకు అత్యవసరంగా బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయాల్సి ఉండగా, ఇందుకు సుమారు రూ.30 లక్షల వరకు వ్యయం అవుతుందని, అంతటి భారీ ఖర్చును భరించే ఆర్థిక స్థోమత తమకు లేదని చిన్నారి తల్లిదండ్రులు గతంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ వినతిపై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్, చిన్నారి ఆరోగ్య పరిస్థితి మరియు కుటుంబ ఆర్థిక పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించారు. కలెక్టర్ ప్రత్యేక చొరవ ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి, చిన్నారి చికిత్స కోసం రూ.22 లక్షల వరకు డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా లెటర్ ఆఫ్ క్రెడిట్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి అందే ప్రతి వినతిని సానుకూల దృక్పథంతో పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. చిన్నారి ఆరోగ్యంగా కోలుకుని మంచి భవిష్యత్తుతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. అలాగే, శస్త్ర చికిత్సలో భాగంగా అవసరమయ్యే బోన్ మ్యారో కణాలను చిన్నారి తండ్రి నుంచి సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు తమ కూతురి ప్రాణాలను కాపాడేందుకు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి, తమ సమస్యను వెంటనే గుర్తించి సహకరించిన జిల్లా కలెక్టర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఈ సహాయం బాధిత కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చిందని, ప్రజల సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతకు ఇది మరో నిదర్శనమని పేర్కొన్నారు.

కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లను సకాలంలో అప్‌డేట్ చేయాలి

జనగణన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

ప్రజా సంతృప్తి స్థాయిని మరింత పెంచాలి

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా

నంద్యాల, జూన్ 01 (శ్రీచక్ర): జిల్లా అభివృద్ధి సూచికలను మెరుగుపరచడంలో భాగంగా ప్రతి శాఖ తమకు సంబంధించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (ఖూxం) వివరాలను సకాలంలో అప్‌లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్‌వో రాము నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల పనితీరును అంచనా వేసే కీలక సూచికలైన ఖూxల వివరాలను ఈ నెల 5వ తేదీలోగా తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో జిల్లా మెరుగైన స్థానంలో ఉన్నప్పటికీ, ఆర్థికాభివృద్ధి సూచికల్లో మరింత పురోగతి సాధించేందుకు వ్యవసాయ, పరిశ్రమలు, పశుసంవర్ధక శాఖలు పూర్తి స్థాయిలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. సంబంధిత వివరాలను జిల్లా స్థాయి అధికారులు స్వయంగా పరిశీలించి అప్‌లోడ్ చేయాలని, క్రింది స్థాయి సిబ్బందిపై పూర్తిగా ఆధారపడకూడదని స్పష్టం చేశారు.

జనగణన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

జనగణన పనులను ప్రత్యేక డ్రైవ్ ద్వారా వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న 2026 జనగణన గణాంకాల ప్రకారం, 2011 జనాభా లెక్కలతో పోలిస్తే జిల్లాలోని 215 గ్రామాల్లో తక్కువ జనాభా నమోదైనట్లు వెల్లడించారు. ముఖ్యంగా దొర్నిపాడు, ఉయ్యాలవాడ, గోస్పాడు, బండి ఆత్మకూరు, పగిడ్యాల, నందికొట్కూరు, మిడ్తూరు, జూపాడుబంగ్లా, బేతంచర్ల, పాణ్యం, డోన్, సంజామల, కోవెలకుంట్ల, రుద్రవరం మండలాలతో పాటు బనగానపల్లె మండలంలో కూడా జనాభా నమోదు శాతం తక్కువగా ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ అంశంపై పునఃపరిశీలన చేపట్టేందుకు ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు వెల్లడించారు.

ప్రజా సంతృప్తి స్థాయిని పెంచాలి

ప్రభుత్వం అందిస్తున్న సేవల పట్ల ప్రజల్లో మరింత సానుకూల దృక్పథం ఏర్పడేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గతంలో 71.20 శాతంగా ఉన్న జిల్లా పాజిటివ్ పర్సెప్షన్... ప్రస్తుతం 69.52 శాతానికి తగ్గిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తక్కువ పురోగతి నమోదు చేసిన శాఖలు, మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమీక్షలు నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "బడి పిలుస్తోంది" కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని మరింత పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం 89 శాతం పురోగతి నమోదైందని, దానిని 90 శాతానికి పైగా తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 8 వేల మంది చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు కాగా, ఇంకా మిగిలిన వెయ్యి మంది చిన్నారులను కూడా కేంద్రాల్లో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

మన మిత్ర సేవలను ప్రజలకు చేరువ చేయాలి

ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభంగా అందించాలనే లక్ష్యంతో "మన మిత్ర" వాట్సాప్ గవర్నెన్స్ సేవలను అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం ఈ వేదిక ద్వారా 1,058 రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. సచివాలయాలకు వచ్చే ప్రజలకు తమ మొబైల్ ఫోన్ ద్వారానే ప్రభుత్వ సేవలను పొందే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

అధికారులు ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలి

ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

కర్నూలు, జూన్ 01 (శ్రీచక్ర): రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రత్యేక ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి నేరుగా వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు భూముల సమస్యలు, గృహ స్థలాల కేటాయింపు, ఉపాధి అవకాశాలు, సంక్షేమ పథకాల అమలు, విద్య, పెన్షన్లు, రహదారులు తదితర అంశాలకు సంబంధించిన వినతులను సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రజలు సమర్పించిన ప్రతి వినతిని సంబంధిత శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం, నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. ప్రత్యేక ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి శాశ్వత పరిష్కారాలు చూపేందుకు అవకాశం కలుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలు అందజేసిన వినతులను శాఖలవారీగా నమోదు చేసి, వాటి పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, పరిష్కారం అయ్యే వరకు సంబంధిత అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ సుబ్బయ్య, ఏడి సర్వేయర్ మురళి కృష్ణ, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో మెగా డీఎస్సీ కాదు.. 'దగా డీఎస్సీ'

నిరుద్యోగ యువతభవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

నంద్యాలలో హోరెత్తిన వైఎస్సార్‌సీపీ యువత పోరు

నంద్యాల, జూన్ 01 (శ్రీచక్ర): కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రచారం చేసుకున్న మెగా డీఎస్సీ నేడు నిరుద్యోగ యువతకు "దగా డీఎస్సీ"గా మారిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్ర స్థాయిలో మండిపడింది. డీఎస్సీ నియామకాలలో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అవకతవకలు, అక్రమాలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూవైసీపీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రామభూపాల్ రెడ్డి, సీఈసీ మెంబర్ పీపీ నాగిరెడ్డి, ఎమ్మెల్సీఇస్సాక్ బాషా, మాజీ ఎమ్మెల్యేలు శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, కాటసాని రామిరెడ్డి, గంగులబిజేంద్రనాథ్ రెడ్డి, స్టేట్ యూత్ వింగ్ జనరల్ సెక్రెటరీ కాటసాని ఓబుల్ రెడ్డి, జిల్లా యువజ విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నంద్యాలలో భారీ "యువత పోరు" కార్యక్రమం నిర్వహించారు. నూనెపల్లి సర్కిల్ నుండి జిల్లా కలెక్టరేట్ వరకు వేలాది మంది నిరుద్యోగ యువత, విద్యార్థులు, వైఎస్సార్‌సీపీ నాయకులు భారీ ర్యాలీగా తరలివెళ్లి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి డీఎస్సీ నియామకాలలో చోటుచేసుకున్న ప్రతి అవకతవకపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగాల పేరుతో యువతకు ఆశలు కల్పించి, చివరికి వారి జీవితాలతో ఆటలాడటం కూటమి ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు. డీఎస్సీ ప్రక్రియలో పారదర్శకత పూర్తిగా కొరవడిందని, మెరిట్ ఉన్న అభ్యర్థులు అన్యాయానికి గురవుతుంటే ప్రభుత్వం మౌనంగా చూస్తోందని విమర్శించారు. స్పోర్ట్స్ కోటా ఎంపికలు, కటాఫ్ మార్కుల వెల్లడిలో భారీ గోల్‌మాల్ జరిగిందనే ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా వినిపిస్తున్నాయని, ప్రభుత్వం వెంటనే పూర్తి వివరాలు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. నిజంగా ఎలాంటి అక్రమాలు జరగలేదంటే స్పోర్ట్స్ కోటా మెరిట్ జాబితాను ఎందుకు దాచిపెడుతున్నారని ప్రశ్నించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై కూడా వైసీపీ నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. నిరుద్యోగ యువత సమస్యల కంటే ట్విట్టర్, ఫేస్‌బుక్ ప్రచారాలపైనే ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారని ఆరోపించారు. "సోషల్ మీడియా పోస్టులు కాదు.. నిరుద్యోగుల భవిష్యత్తు ముఖ్యం" అని హితవు పలికారు. గతంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో గ్రామ, వార్డు సచివాలయాలతో పాటు లక్షలాది ఉద్యోగాలను ఎటువంటి అవినీతి ఆరోపణలు లేకుండా పారదర్శకంగా భర్తీ చేశారని గుర్తు చేశారు. కానీ నేడు కూటమి ప్రభుత్వ హయాంలో ఉద్యోగ నియామకాలపై అనుమానాలు, ఆరోపణలు వెల్లువెత్తడం దురదృష్టకరమన్నారు. డీఎస్సీ బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు, నిరుద్యోగ యువతకు జరిగిన అన్యాయంపై నిజాలు వెలుగులోకి వచ్చే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని, ప్రతి బాధిత అభ్యర్థికి అండగా నిలుస్తామని వైసీపీ నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో నంద్యాల అసెంబ్లీ పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు సుమంత్ రెడ్డి, గంగిశెట్టి శ్రీధర్, యువజన విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పెసరవాయి శ్రీకాంత్ రెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రటరీ డా. శశికళ రెడ్డి, కల్లూరి రామ లింగా రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, జిల్లా కార్యవర్గసభ్యులు, వైసీపీ నంద్యాల జిల్లా లీగల్ సెల్ సభ్యులు, విద్యార్థి విభాగం నాయకులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, జూన్ 01 (శ్రీచక్ర) : కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 132 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని 1) కడప జిల్లా ఎర్రగుంట్లకు చెందిన మల్లికార్జున సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి నమ్మించి రూ. 3 లక్షలు తీసుకుని ల్యాప్‌టాప్ మాత్రమే నా కుమారుడి కి ఇచ్చి మోసగించాడని తుగ్గలి మండలం , పగిడిరాయి కొత్తూరు గ్రామానికి చెందిన హరీష్ చంద్ర ఫిర్యాదు చేశారు. 2)బెంగళూరులోని ఓ ఐటీ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి బెంగళూరులో ఉద్యోగం చేస్తున్న మల్లు నవీన్ కుమార్ రెడ్డి రూ. 1 లక్ష 50 వేలు తీసుకుని మోసానికి పాల్పడ్డాడని, ఓర్వకల్లు మండలం, గుట్టపాడు గ్రామానికి చెందిన హరికృష్ణ చేశారు. 3) మొదటి భార్యకు ఇల్లు అగ్రిమెంట్ రాసిస్తామని హామీ ఇచ్చి, రెండో భార్య పేరు మీద ఇంటిని రిజిస్ట్రేషన్ చేయించి, ఆ ఇంటి పై రుణం తీసుకుని మొదటి భార్య కు, పిల్లల కు అన్యాయం చేశారని , ఈ విషయం పై విచారణ జరిపి తగిన న్యాయం చేయాలని కర్నూలు మండలం, జి. శింగవరం గ్రామానికి చెందిన నాగేశ్వరమ్మ ఫిర్యాదు చేశారు. 4) 14 సంవత్సరాల నుండి నా కుమారులు రాముడు, లోకేష్ ఆస్తిని అనుభవిస్తున్నారు. అయితే ప్రస్తుతం నన్ను, నా కుమార్తెలను పట్టించుకోవడం లేదు. నాకు 70 సంవత్సరాల వయస్సు వచ్చింది. కనీసం అన్నం కూడా పెట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. మాకు న్యాయం చేయాలని గోనెగండ్ల మండలం , చిన్నమర్రివీడు గ్రామానికి చెందిన ఈరమ్మ ఫిర్యాదు చేశారు. 5) కెనరా బ్యాంకులో మినీ బ్యాంక్ పాయింట్ నిర్వహిస్తూ, కెనరా బ్యాంకు ఉద్యోగినని చెప్పుకుంటూ అందరిని నమ్మించాడు. రైతులు , ఖాతాదారుల నుంచి పొదుపు రుణాలు , మార్ట్ గేజ్ రుణాలు మరియు ఇతర లావాదేవీల పేరుతో ప్రజల నుండి రూ. 6 కోట్ల వరకు డబ్బులు వసూలు చేసి బ్యాంకులో జమ చేయకుండా దుర్వినియోగం చేసి , ఐపి నోటీసులు ఇచ్చి మోసం చేసి ఉడాయించిన హరి కుమార్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని సి. బెలగల్లు మండలం , కాంపాడు గ్రామంకు చెందిన నాగన్న, ఓంకార్ ఫిర్యాదు చేశారు. 6) తమిళనాడులోని తిరుచిరాపల్లిలో ఉన్న ధనలక్ష్మి యూనివర్సిటీలో మా కుమారుడు రెహాన్ బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఇంటికి వచ్చాడు. ఎందుకు వచ్చావు అని బాగా చదువుకోవాలని మందలించడంతో ఇంటి నుంచి ఎక్కడికో వెళ్లిపోయాడు. అతని ఆచూకీ కనిపెట్టి న్యాయం చేయాలని కర్నూలు, సంపత్ నగర్ కు చెందిన సవీనా బేగం ఫిర్యాదు చేశారు. 7) కోర్టులో ఇంజెక్షన్ ఆర్డర్ ఉన్నా విత్తనం వేసిన పొలాన్ని ట్రాక్టర్ తో దున్నించి అన్యాయం చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని నందవరం మండలం, కనకవీడు గ్రామానికి చెందిన నాగన్న గౌడ్ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, సిఐలు శివశంకర్ , రామయ్య నాయుడు , రామాంజులు పాల్గొన్నారు.

ఇష్టానుసారంగా వ్యవహరిస్తే కుదరదు

పారిశుద్ధ్య విభాగ సిబ్బందిపై కమిషనర్ అసహనం

పిన్ పాయింట్ ప్రోగ్రామ్ పక్కాగా అమలు చేయాలి

కర్నూలు, జూన్ 01 (శ్రీచక్ర): పారిశుద్ధ్య నిర్వహణలో పర్యవేక్షక సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తీసుకోక తప్పదని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరించారు. సోమవారం ఆయన 5వ శానిటేషన్ డివిజన్‌లో మస్టర్ తనిఖీ చేశారు. అలాగే నరసింహారెడ్డి నగర్, వెంకటరమణ కాలనీ, కంట్రోల్ రూమ్, గాంధీనగర్, రాజ్‌విహార్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరి కార్మికుల ఒకరోజు వేతనం కోత విధించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పైస్థాయి అధికారులు ఇచ్చిన ఆదేశాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు కిందిస్థాయి ఉద్యోగులకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేయాలని సూచించారు. చెత్త సేకరణకు వెళ్లే వాహనాల్లో డస్ట్‌బిన్లు, బకెట్లు, పారలు, చీపుర్లు, నెట్ వంటి పనిముట్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. ప్రధాన రహదారులపై చెత్త కుప్పలు ఎక్కువసేపు ఉండరాదని, లేకపోతే గాలికి చెల్లాచెదురుగా మారుతాయని అన్నారు. ప్రత్యేక పూడికతీత పనులను ఇంజినీరింగ్ విభాగ అధికారులతో సమన్వయం చేసుకోవాలని, పనులు జరిగే సమయంలో తప్పనిసరిగా అక్కడే ఉండాలన్నారు. పిన్ పాయింట్ ప్రోగ్రామ్‌ను పక్కాగా అమలు చేయాలని, వాహనాలకు మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. అదే విధంగా కొండారెడ్డి బురుజు వద్ద అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు మునిస్వామి, అనిల్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల పరిష్కారానికి క్షేత్రస్థాయిలోకి వెళ్ళాలి

అధికారులకు కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశం

కర్నూలు, జూన్ 01 (శ్రీచక్ర): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంతో పాటు వివిధ రూపాల్లో వచ్చే అర్జీల పరిష్కారానికి అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించాలని, కింది స్థాయి సిబ్బందిని బాధ్యులు చేయడం సరికాదని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీల ప్రజల నుండి 16 అర్జీలు స్వీకరించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీనిచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, మేనేజర్ ఉ ఆర్వో జునైద్, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, ఇంచార్జీ సిటి ప్లానర్ వెంకటరమణ, ఆర్వోలు స్వర్ణలత, వాజిద్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జె. బాబు ప్రసాద్

కర్నూలు, జూన్ 01 (శ్రీచక్ర): కర్నూలు డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న జె. బాబు ప్రసాద్ ఇటీవల అదనపు ఎస్పీగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా సోమవారం కర్నూలు ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొందిన జె. బాబు ప్రసాద్ కి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, పోలీసు శాఖలో ఆయన సేవలు మరింత సమర్థవంతంగా కొనసాగాలని శుభాకాంక్షలు తెలిపారు.

కమలా విద్యార్థి సత్తా జేఈఈ అడ్వాన్స్డ్ ఇండియా 1826వ ర్యాంక్

మొదటి ప్రయత్నంలోనే జేఈఈ అడ్వాన్స్డ్‌లో మెరిసిన గెలవయ్య

మార్కాపురం, జూన్ 1: (శ్రీ చక్ర): మార్కాపురం ఈ రోజు ప్రకటించిన జేఈఈ.అడ్వాన్స్-2026 .ఫలితాల్లో మార్కాపురం పట్టణంలోని కమలా జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి దుద్దుకూరి గెలవయ్య ఆల్ ఇండియా స్థాయిలో 1826వ ర్యాంక్ సాధించి ప్రతిభ చాటాడు. ఈ విషయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ దేసు సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024-26 విద్యా సంవత్సరానికి చెందిన గెలవయ్య తొలి ప్రయత్నంలోనే ఈ ఘనత సాధించడం విశేషమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థి సాధించిన ఈ విజయంతో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దేసు సుధాకర్ మాట్లాడుతూ, గతంలో కూడా తమ కళాశాలకు చెందిన విద్యార్థిని బుక్కే భవ్య శృతి జేఈఈ అడ్వాన్స్డ్‌లో ఆల్ ఇండియా 1018వ ర్యాంక్ సాధించి ప్రతిష్ఠాత్మక ఐఐటీ ఖరగ్పూర్లో సీటు పొందిందని గుర్తు చేశారు. నాణ్యమైన బోధన, క్రమశిక్షణతో కూడిన విద్యా విధానం వల్లే విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని తెలిపారు.విద్యార్థులు కళాశాలలో నిర్వహించే తరగతులకు క్రమం తప్పకుండా హాజరవుతూ, నిరంతరం పరీక్షలు రాస్తూ, ఇంటి వద్ద ప్రతిరోజు అదనంగా మూడు గంటలు ప్రత్యేక శ్రద్ధతో చదివితే ఉన్నత ర్యాంకులు సాధించడం సాధ్యమవుతుందని కళాశాల యాజమాన్యం పేర్కొంది. ఉన్నత ఫలితాల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లి లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సిన అవసరం లేదని, స్పష్టమైన లక్ష్యం, పట్టుదలతో కృషి చేస్తే విజయం తప్పకుండా సాధ్యమవుతుందని విద్యాసంస్థల కార్యదర్శి పెనుగొండ పవన్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థి దుద్దుకూరి గెలవయ్యను కళాశాల ప్రిన్సిపాల్ దేసు సుధాకర్, అధ్యాపకులు పి. అశోక్ కుమార్ రెడ్డి, బాల బ్రహ్మచారి, ఆర్.వి. శివ, పి. సునీల్ కుమార్ అభినందించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థి విజయంతో కళాశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా నరసింహులు

సత్యవేడు, జూన్ 01(శ్రీచక్ర): తిరుపతి జిల్లా, సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా నరసింహులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న నరసింహులు పదోన్నతిపై సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా నియమితులూయ్యారు. ఈ నేపథ్యంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్గా నరసింహులు బాధ్యతలు చేపట్టడం జరిగింది.ఈ క్రమంలో ప్రిన్సిపాల్ నరసింహులను కళాశాల అధ్యాపకులు పలువురు సాలువ కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నరసింహులు మాట్లాడుతూ కళాశాల అభ్యున్నతికి సాయి శక్తుల కృషి చేస్తానన్నారు. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాల పెంపు కోసం అధ్యాపకుల సహకారంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు తో వృద్ధులకు చేయూత మరోవైపు దుఃఖములో ఉన్నవారికి ఆదర్శంగా నిలబడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం



వరదయ్యపాలెం జూన్ 1(శ్రీ చక్ర): ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పులికుంద్రంలో ఎమ్మెల్యే పింఛన్లు పంపిణీ స్విమ్స్ రిటైర్డ్ డాక్టర్ మునస్వామి కి ఎమ్మెల్యే నివాళి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ తో వృద్ధులకు, వితంతువులకు, ప్రత్యేక అవసరాలు వారికి ప్రభుత్వం చేయూతను అందిస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. జూన్ 1వ తేదీన సోమవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిచ్చాటూరు మండలం పులికుంద్రంలో పర్యటించి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయంలోనే పింఛన్లు భారీగా పెరిగిందని, తద్వారా వృద్ధులు, వితంతువులు, ప్రత్యేక అవసరాల వ్యక్తులు అన్నీ విధాలుగా ఆదుకుంటున్నామని ఎమ్మెల్యే వివరించారు.అలాగే స్పాన్స్ ద్వారా వితంతువులకు కొత్త పెన్షన్లు మంజూరు అవుతోందని, రాష్ట్రంలో కొన్ని లక్షల మంది వితంతువులు దీని ద్వారా లబ్ది పొందనున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మహమ్మద్ రఫీ, ఏఎంసీ మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, నాయకులు పద్దు రాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. డాక్టర్ మునస్వామి భౌతిక కాయానికి ఎమ్మెల్యే నివాళి ఉదయం 8.00 గంటలకు తడ మండలం మాంబట్టు కు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేరుకొని మృతి చెందిన స్విమ్స్ రిటైర్డ్ డాక్టర్ మునస్వామి భౌతిక కాయానికి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

ఐపీఎల్ విజయోత్సవాల పేరుతో ఆస్తుల ధ్వంసం

సీసీ కెమెరాల ఆధారంగా 18 మంది గుర్తింపు, అరెస్టు

కర్నూలు టూ టౌన్ సీఐ శ్రీధర్

కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి కోర్టు వరకు నడిరోడ్డుపై తీసుకెళ్లిన పోలీసులు

కర్నూలు, జూన్ 01 (శ్రీచక్ర): ఐపీఎల్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టు విజయం సాధించిన నేపథ్యంలో నిర్వహించిన విజయోత్సవాల సందర్భంగా కర్నూలు నగరంలోని రాజ్ విహార్ సెంటర్ పరిసర ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులతో పాటు బస్సుల అద్దాలు ధ్వంసం చేసి నష్టం కలిగించిన ఘటనపై కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు టూ టౌన్ సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన సీసీ కెమెరా ఫుటేజీలు, సోషల్ మీడియా వీడియోలు మరియు ఇతర సాంకేతిక ఆధారాలను పరిశీలించి ఘటనలో పాల్గొన్న 18 మంది వ్యక్తులను గుర్తించి అరెస్టు చేశారు. కోర్టుకు తరలించారు. ప్రజా ఆస్తులు, ప్రభుత్వ ఆస్తులు, ప్రైవేట్ ఆస్తుల ధ్వంసానికి పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని పోలీసులు స్పష్టం చేశారు. విజయోత్సవాలు, పండుగలు, ఇతర వేడుకలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

స్పైన్ సర్జరీ పై అపోహలు వద్దు..డాక్టర్ మధు కిరణ్ యార్లగడ్డ

కర్నూలు, జూన్ 01 (శ్రీచక్ర): ప్రస్తుతం సమాజంలో స్పైన్ సర్జరీ పై ఉన్న అపోహలను విడనాడాలని యశోద హాస్పిటల్ సోమాజిగూడ కు చెందిన డాక్టర్ మధు కిరణ్ యార్లగడ్డ పిలుపునిచ్చారు. సోమవారం కర్నూల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సేఫ్ స్పైన్ సర్జరీని తీసుకువచ్చామని, లేటెస్ట్ టెక్నాలజీతో హై రిస్క్ ఆపరేషన్లు సునాయాసంగా చేస్తున్నామని, ఆపరేషన్ జరిగిన రెండు , మూడు గంటల్లోపే పేషెంట్ నడవగలుగుతున్నారని ఆయన అన్నారు. ఒకప్పటి స్పైన్ సర్జరీ ఆపరేషన్లకు ఇప్పుడు ఉన్నటువంటి లేటెస్ట్ టెక్నాలజీతో చేసే స్పైన్ సర్జరీ ఆపరేషన్లకు చాలా తేడా ఉందన్నారు. ఇప్పటివరకు తాను 3 వేలకు పైగా స్పైన్ సర్జరీ ఆపరేషన్లు చేశానని రిస్క్ ఫ్యాక్టర్ ఒక శాతం లోపే ఉందన్నారు. గూని తో బాధపడే పిల్లలుగాని , పెద్దలు గాని ఈ స్పైన్ సర్జరీ ఆపరేషన్ ద్వారా నయం చేసుకోవచ్చన్నారు . ఈ అవకాశాన్ని కర్నూలు నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి , సీనియర్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ నరేష్ కుమార్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

మంత్రాలయం , జూన్ 1,((శ్రీచక్ర) : మంత్రాలయం తుంగభద్ర నదిలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు మంత్రాలయం ఎస్ఐ మల్లికార్జున తెలిపారు. ఆయన తెలిసపిన సమాచారం మేరకు స్థానికులు సమాచారం ఇవ్వడంతో తుంగభద్ర నది వద్దకు చేరుకుని మృతదేహాన్ని వెలికితీశామని మృతురాలి వయస్సు 35 నుంచి 40 ఏళ్ళ మధ్య ఉంటుందని , నీల రంగు చీర ధరించి ఉందన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని , మృతురాలి ఆచూకీ తెలిసిన వారు పోలీసులను సంప్రదించాలన్నారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పలు సృజనాత్మక పోటీలు

పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడమే లక్ష్యం -- జూన్ 5న నిర్వహణ

విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

కర్నూలు, జూన్ 01 (శ్రీచక్ర): ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి సంరక్షణ మరియు వాతావరణ మార్పుల పట్ల అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ), కర్నూలు ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో వివిధ సృజనాత్మక పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ), కర్నూలు ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంబంధించిన పోస్టర్ ను సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 5వ తేదీన నిర్వహించనున్న ఈ పోటీలలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మరియు కళాశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులలో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలు మరియు పర్యావరణ బాధ్యతాభావాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో పోస్టర్ డ్రాయింగ్, వ్యాసరచన, వక్తృత్వం, రీల్/షార్ట్ వీడియో తయారీ, వ్యర్థ పదార్థాలతో వినూత్న వస్తువుల తయారీ, ఫోటోగ్రఫీ, సైన్స్ ఇన్నోవేషన్ మోడల్, స్లోగన్ రచన వంటి విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం **B.y□T »»Inspired by Nature, For Climate, For Our Futureμμ** గా నిర్ణయించబడిన నేపథ్యంలో ప్రకృతి పరిరక్షణ, వాతావరణ మార్పుల నియంత్రణ, పచ్చదనం పెంపు, కాలుష్య నివారణ మరియు సుస్థిర అభివృద్ధి అంశాలపై విద్యార్థుల్లో చైతన్యం కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి పాల్గొనుటకు ధ్రువపత్రాలు (జపతీఅటఅఖ్ఘవం) అందజేయడంతో పాటు ప్రతిభ కనబరిచిన విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు, ప్రశంసా పత్రాలు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. యువతలో పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతాభావం పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. జిల్లాలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పోటీలకు సంబంధించిన పూర్తి వివరాలు, నమోదు ప్రక్రియ కోసం విడుదల చేసిన పోస్టర్‌లోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయవచ్చని లేదా సంబంధిత అధికారులను సంప్రదించవచ్చని సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని సామాజిక బాధ్యత అని, భావితరాలకు పరిశుభ్రమైన, హరితభరితమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి విద్యార్థి తన వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ పి.వి. కిషోర్ రెడ్డి, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణారెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో వెంకట రమణారెడ్డి, సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ లోకరాజు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల కోసం ఉద్యమించాలి

ఏపీజేఎఫ్ జిల్లా నాయకులు టి.జి.ప్రసాద్



కర్నూలు, జూన్ 01 (శ్రీచక్ర): ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కోడుమూరు నియోజకవర్గ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర, జిల్లా నాయకులు జి. గోరంట్లప్పా, టిజి.ప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్ట్ వృత్తి పరంగా ఎన్నో కష్టాలు పడుతున్నారని రాష్ట్రంలో అనేక చోట్ల దాడులు, హత్యలు పెరిపోతున్నాయని జర్నలిస్ట్ లకు రక్షణ కల్పించే విధంగా ప్రత్యేక చట్టం తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు.జర్నలిస్టకు పింఛను సౌకర్యం కల్పించాలని అలాగే జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రేవేట్ విద్య సంస్థల్లో ఉచిత విద్యను అందించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని అలాగే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి సీనియర్ జర్నలిస్ట్ ఇంతియాజ్ బాషా అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ఏపీజేఎఫ్ జిల్లా నాయకులు చంద్రమోహన్, శివ పాల్గొన్నారు. అనంతరం కోడుమూరు ఏపీజేఎఫ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కోడుమూరు నియోజకవర్గం ఏపీజేఎఫ్ నూతన కమిటీ

ఏకగ్రీవ ఎన్నిక

గౌరవ అధ్యక్షుడిగా ఇంతియాజ్ బాషా, అధ్యక్షుడిగా టి.రఘు (ఎన్టీవీ)ప్రధాన కార్యదర్శిగా హంపిరెడ్డి (సాక్షి)

ఉపాధ్యక్షుడిగా వెంకట్ (ప్రజాశక్తి),సహాయ కార్యదర్శిగా జి.నాగరాజు (10టీవీ), కోశాధికారిగా సి.గణేష్ (హెచ్ఎంటీవీ), సభ్యులుగా యుగంధర్ (సాక్షి టీవీ), ఎస్.గిరిబాబు (ఐ న్యూస్)బి.వీరన్న (సుమన్ టీవీ),సి.శివ (99టీవీ)లక్ష్మన్న (ప్రజాశక్తి)లను ఎన్నుకున్నారు.

డయేరియాకు నెలవు.. వర్షా రుతువు

రుతువుల్లో మార్పులతో కొన్ని ఆరోగ్య సమస్యలు కూడా వస్తుంటాయి. వానకాలంలో కలుషితమైన నీళ్లు, ఆహారం కారణంగా డయేరియా, కలరా లాంటి వ్యాధులు వ్యాపిస్తుంటాయి. పరిశుభ్రత పాటిస్తుండటం, జీవన ప్రమాణాలు పెరగడంతో కలరా అంతగా ప్రబలడం లేదు. దీనికి భిన్నంగా డయేరియా మాత్రం ఏడాదంతా ప్రబలే అవకాశం ఉన్నా, వర్షా రుతువులో దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వానకాలంలో పరిసరాల్లో నీళ్లు నిల్వడం వల్ల ఇన్ఫెక్షన్లు కలిగించే సూక్ష్మక్రిముల పెరుగుదలకు తగిన పరిస్థితులు ఏర్పడతాయి. ఈ సీజన్‌లో కలుషితమైన నీళ్లు, అపరిశుభ్రమైన ఆహారం కారణంగానే డయేరియా అధికంగా వస్తుంది. దీని బారినపడితే రోజుకు మూడు నాలుగుసార్లకంటే ఎక్కువగా మల విసర్జనకు వెళ్లడం, నీళ్ల విరేచనాలు వంటి సమస్యలు తలెత్తుతాయి. కొన్నిసార్లు డయేరియా రెండు వారాల వరకు పీడిస్తుంది. దీన్ని అక్యూట్ డయేరియా అంటారు. 15 రోజుల కంటే ఎక్కువగా ఉంటే దాన్ని క్రానిక్ (దీర్ఘకాలిక) డయేరియా అని పిలుస్తారు. దీన్ని శరీరంలో మరిన్ని లోలోపలి సమస్యలకు సంకేతంగా భావించాలి. డయేరియా ఇన్ఫెక్షన్, ఇన్‌ఫ్లమేటరీ అని రెండు రకాలు. వైరస్, ప్రొటోజోవా లాంటి సూక్ష్మజీవుల వల్ల ఇన్ఫెక్షన్ డయేరియా బ్యాక్టీరియా కలుగుతుంది. పొట్టలో ఇన్‌ఫ్లమేషన్ వల్ల, కొన్నిసార్లు ఇన్‌ఫ్లమేటరీ బోవెల్ డిసీజ్ లాంటి దీర్ఘకాలిక పేగు సంబంధ వ్యాధుల వల్ల ఇన్‌ఫ్లమేటరీ డయేరియా కలుగుతుంది.

ఎవరికి ముప్పు?

డయేరియా అన్ని వయసుల వారికి వస్తుంది. అయితే, పదేళ్లలోపు పిల్లలు, యాభై ఏళ్లు దాటిన పెద్దల్లో తీవ్రత, ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయి. దీర్ఘకాలికంగా మధుమేహంతో బాధపడుతున్న వాళ్లు, హెచ్ఐవీ, గుండెజబ్బులు, స్టెరాయిడ్స్ లాంటి ఇమ్యునో సప్రెసివ్ మందులు వాడుతున్న వాళ్లు తీవ్రమైన డయేరియా బారినపడే ప్రమాదం ఉంది. ఇలాంటి వాళ్లలో ఓ మోస్తరు డయేరియా వచ్చినా డీహైడ్రేషన్, జబ్బు పడటం లాంటివి తొందరగా జరిగిపోతుంటాయి. వీరికి సత్వర వైద్య సహాయం అవసరం.



నివారణ ఇలా..

ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, తినే తిండి, తాగే నీళ్ల పట్ల జాగ్రత్తగా ఉండటం వానకాలంలో డయేరియా నివారణకు మేలైన మార్గాలు. ఇంకొన్ని చిట్కాలు కూడా అనుసరించాలి.

బయటి తిండికి, ముఖ్యంగా ఎక్కువ సమయం పాటు నిల్వ ఉంచిన ఆహారానికి దూరంగా ఉండాలి.

కాచిన నీళ్లు, ఫిల్టర్ చేసిన నీళ్లు మాత్రమే తాగాలి.

చల్లటి, నిల్వ ఆహారాల కంటే వేడిగా, తాజాగా ఉన్నవి ఎంచుకోవాలి.

పానీపూరీ లాంటి వీధితిండ్లు అసలే తినకూడదు.

వ్యక్తిగత శుభ్రత, వంటగది పరిశుభ్రత చాలా ముఖ్యం.

చికిత్స పద్ధతులు

డయేరియా చాలావరకు కొన్ని రోజుల్లోనే తగ్గిపోతుంది. చికిత్సలో శరీరాన్ని తగినంత హైడ్రేటెడ్‌గా ఉండేలా చూసుకోవడమే ప్రధాన అంశం. ఓఆర్ఎస్, బటర్‌మిల్క్, ఇతర ఫ్లూయిడ్లను తీసుకుంటే డీహైడ్రేషన్ సమస్య తగ్గుతుంది. త్వరగా కోలుకుంటారు. డయేరియా ఉన్నప్పుడు ఫైబర్, కొవ్వులు ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తినకపోవడం మంచిది. మామూలు డయేరియాకు అయితే రక్త పరీక్ష, మల పరీక్షల అవసరం ఉండదు. కానీ తీవ్రమైన డయేరియా, ఇతర సమస్యలు ఉన్నప్పుడు ఈ పరీక్షలు అవసరం కావచ్చు.

డాక్టర్ దగ్గరికి ఎప్పుడు?

తీవ్రమైన కడుపునొప్పి

విపరీతమైన జ్వరం

మలం జిగురుగా ఉండటం, రక్తం పడటం

దీర్ఘకాలికంగా వాంతులు

డయేరియా లక్షణాలు 3-4 రోజులైనా తగ్గకుంటే వైద్యుణ్ని సంప్రదించాలి.

బీట్‌రూట్ ఉడికించినదా? పచ్చిదా? ఎలా తింటే.. ఆరోగ్యానికి మంచిదంటే..

దుంప కూరల్లో బీట్‌రూట్ ఒకటి. దీనిని రక్తహీనతతో బాధపడేవారు బీట్‌రూట్ ని తినడం వల్ల ప్రయోజనం పొందుతారు. ఈ బీట్‌రూట్‌ను తినే ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అయితే బీట్ రూట్ ని ఎలా తినాలో తెలుసా..! ఉడికించిన బీట్‌రూట్ లేదా పచ్చి బీట్‌రూట్ దేనిని తినడం వల్ల ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్నాయో తెలుసా? దీనిని తినే ముందు బీట్ రూట్ ఎలా తింటే ప్రయోజనాలు కలుగుతాయో తెలుసుకుందాం.. శరీరానికి అవసరమైన పోషకాలు ఇచ్చే కూరగాయలలో బీట్‌రూట్ ఒకటి. దీనిని కోసినప్పుడు ఎర్రగా ఉండి.. చూడటానికి ఆకర్షణీయంగా ఉంటుంది. అయితే దీనిని తినడానికి ఎవరు అంతగా ఇష్టపడరు. దీన్ని తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు చాలా ఉన్నాయి. ఫోలేట్, ఐరన్, పొటాషియం, విటమిన్ సి పుష్కలంగా ఉన్న దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయి. అయితే ఆరోగ్యానికి బీట్‌రూట్ లేదా పచ్చి బీట్‌రూట్ ఏది మంచిదో తెలుసా..

ఉడికించిన బీట్‌రూట్ తింటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు

బీట్‌రూట్‌ను ఉడికించి తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. బీట్‌రూట్ ఉడికించినప్పుడు.. దాని ఫైబర్ మృదువుగా ఉంటుంది. అందువల్ల ఇది సులభంగా జీర్ణమవుతుంది. గుండె ఆరోగ్యం, ఆక్సిజన్, కండరాల పనితీరుకు మద్దతు ఇచ్చే పొటాషియం, ఐరన్, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు లభించేందుకు బీట్ రూట్ ని ఉడికించడం మంచిది. ఉడికించిన బీట్‌రూట్ తినడం వల్ల శరీరానికి అవసరమైన నైట్రేట్లు లభిస్తాయి. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. రక్త ప్రవాహాన్ని పెంచుతుంది.

పచ్చి బీట్‌రూట్ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు

బీట్‌రూట్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణ ఆరోగ్యానికి చాలా అవసరం. దీనిలోని ఫోలేట్ కణాల పెరుగుదలకు, గుండె ఆరోగ్యానికి సహాయపడుతుంది. బీట్‌రూట్‌ను పచ్చిగా తినడం వల్ల దాని యాంటీఆక్సిడెంట్లు, బీటాలైన్‌ల కారణంగా వాపు తగ్గుతుంది.పచ్చి బీట్‌రూట్ చర్మ ఆరోగ్యానికి కూడా చాలా మంచిది.

ఉడికించిన బీట్‌రూట్, పచ్చి బీట్‌రూట్: ఆరోగ్యానికి ఏది మంచిది?

ఉడికించిన బీట్‌రూట్ లేదా పచ్చి బీట్‌రూట్ ఏది మంచిదనే సందేహం ఉంటే.. పచ్చి బీట్‌రూట్ శరీరానికి విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లతో సహా మరిన్ని పోషకాలను అందిస్తుంది. ఉడికించిన బీట్‌రూట్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఆరోగ్యానికి మంచిదని నిపుణులు అంటున్నారు.

మీరు చిరంజీవిలా బంగీ జంపింగ్ చేయాలనుకుంటున్నారా.. మన దేశంలో బెస్ట్ ప్లేసెస్ ఇవే..



రోటీన్ లైఫ్ బోర్ కొడుతోంది.. డిఫరెంట్ గా జీవితంలో కొంత సమయం అయినా గడపాలని కోరుకుంటున్నారా... ఉత్తేజకరమైన సంఘటనలను అనుభవించాలనుకుంటే.. భారతదేశంలో మీకు అనువైన ప్రదేశాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా దైర్యసాహస కార్యక్రమాలను ఇష్టపడేవారు బంగీ జంపింగ్ చేయాలనీ భావిస్తారు. అటువంటి వారు మన దేశంలో ఈ ప్రదేశాలను తప్పక సందర్శించాలి. ఇవి మీ ప్రయాణ ఆనందాన్ని రెట్టింపు చేస్తాయి. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు.

1 / 7

భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది. భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది.

2 / 7

రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు. రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు.

3 / 7

లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు. లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు.

4 / 7

గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది. గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది.

5 / 7

బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు. బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు.

6 / 7

గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది.

ఈ టీ మీ ఆరోగ్యానికి సహజ సంజీవని.. ఉదయాన్నే తాగితే ఆ వ్యర్థాలన్నీ బయటకు

'సుగంధ ద్రవ్యాల రాణి'గా పిలవబడే ఏలకులు కేవలం వంటకాలకు రుచిని జోడించడమే కాకుండా, ఆరోగ్యానికి అమృతంలా పనిచేస్తాయి. పురాతన కాలం నుండి సాంప్రదాయ వైద్యంలో ఉపయోగించబడుతున్న ఈ సుగంధ ద్రవ్యం, టీ రూపంలో తీసుకుంటే శరీరాన్ని శుద్ధి చేసి, నోటి ఆరోగ్యం నుండి గుండె, కాలేయం వరకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఏలకుల టీ తయారీ విధానం, దాని అద్భుతమైన ఆరోగ్య లాభాలను తెలుసుకుని, మీ రోజువారీ జీవనంలో ఈ సహజ సంజీవనిని చేర్చుకోండి యాలకులను 'సుగంధ ద్రవ్యాల రాణి'గా పిలుస్తారు. ఇది భారతదేశం, శ్రీలంక మధ్య అమెరికాలో ఎక్కువగా సాగు చేస్తుంటారు. పురాతన కాలం నుండి వంట సాంప్రదాయ వైద్యంలో దీనిని ఉపయోగిస్తున్నారు. ఇది దాల్చిన చెక్క, జాజికాయ, లవంగాలు అల్లం వంటి వేడిని కలిగించే లక్షణాలను కలిగి ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తీపి రుచికరమైన వంటకాలకు రుచిని జోడిస్తుంది. అంతేకాదు ఈ కింది ప్రయోజనాలను కూడా చేకూరుస్తుంది.

నోటి ఆరోగ్యానికి వరం

ఏలకుల టీ నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది నోటి దుర్వాసనను తొలగించి, శ్వాసను తాజాగా, సుగంధంగా ఉంచుతుంది. యాంటీ బాక్టీరియల్ గుణాలు నోటిలో బ్యాక్టీరియా వృద్ధిని అడ్డుకుంటాయి, దంతాలు, చిగుళ్ల సమస్యలను తగ్గిస్తాయి.

జీర్ణక్రియ సమస్యలకు పరిష్కారం

ఈ టీ జీర్ణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. అజీర్ణం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించి, ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. భోజనం తర్వాత ఒక కప్పు టీ తాగితే కడుపు తేలికగా అనిపిస్తుంది.

శరీర శుద్ధి, రోగనిరోధక శక్తి

ఏలకుల్లోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను నియంత్రించి, కణాల నష్టాన్ని తగ్గిస్తాయి. ఈ టీ శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్‌ను తొలగించి, కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు రోగనిరోధక శక్తిని పెంచి, జలుబు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి.

బరువు నియంత్రణ, గుండె ఆరోగ్యం

ఏలకుల టీ జీవక్రియను వేగవంతం చేసి, శరీరంలోని అదనపు కొవ్వును కరిగిస్తుంది, బరువు నియంత్రణకు సహాయపడుతుంది. అధిక పొటాషియం కంటెంట్ రక్తపోటును తగ్గించి, రక్తనాళాల ఒత్తిడిని నియంత్రిస్తుంది. రోజూ ఒక కప్పు టీ తాగడం హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

మానసిక ప్రశాంతతకు సహాయం

ఏలకుల టీ మనసును ప్రశాంతంగా ఉంచుతుంది. ఒత్తిడి, ఆందోళనతో బాధపడేవారికి ఇది సహజ ఉపశమనం అందిస్తుంది. హార్మోన్ల సమతుల్యతను కాపాడి, మానసిక సంతోషాన్ని పెంచుతుంది.

జాగ్రత్తలుజి

ఏలకులు వేడి స్వభావం కలిగి ఉంటాయి కాబట్టి, అతిగా తీసుకోవడం వల్ల అసౌకర్యం కలగవచ్చు.

గర్భిణీ స్త్రీలు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడేవారు వైద్య సలహా తీసుకోవాలి.

అలెర్జీలు ఉన్నవారు తక్కువ మోతాదుతో ప్రారంభించి, శరీర స్పందనను పరిశీలించాలి.

పెళ్లిళ్ల స్పెషల్ నోరూరించే గుమ్మడి వడియాలు.. రుచిగా పెట్టే సులభమైన విధానం!

ఎండాకాలం వచ్చిందంటే చాలు, ప్రతి తెలుగు ఇంటి వాకిలిలోనూ కనిపించే ఒక ప్రత్యేకమైన దృశ్యం గుమ్మడి వడియాలు. బంగారు వర్ణంలో మెరిసే ఈ చిన్న చిన్న ముక్కలు కేవలం రుచికరమైనవే కాదు, మన సంస్కృతిలో ఒక భాగం కూడా. మరి ఈ గుమ్మడి వడియాలను ఈజీగా పక్కా కొలతలతో ఎలా పెట్టుకోవాలి... తయారీ విధానం వంటివి చదివేయండి.. గుమ్మడి వడియాలంటే ఇష్టపడని వారుండరు. ఎండాకాలంలో చేసుకునే నిల్వ ఆహారాల్లో వీటని కచ్చితంగా చేర్చుతుంటారు. ఈ వడియాలను కూరల్లో, పులుసుల్లో వేసుకుంటే ప్రత్యేకమైన రుచి వస్తుంది. మరి, గుమ్మడి వడియాలు టేస్టీగా ఎలా పెట్టాలో తెలుసుకుందాం రండి.

కావలసిన పదార్థాలు:

గుమ్మడికాయ 1 (సుమారు 1 కిలో) బియ్యప్పిండి 1 కప్పు (లేదా మీ గుమ్మడి తురుము యొక్క పరిమాణానికి తగినంత) పచ్చిమిర్చి 2-3 (మీ రుచికి తగినట్లు) అల్లం చిన్న ముక్క (ఒక ఇంచు) జీలకర్ర 1 టీస్పూన్ ఉప్పు రుచికి తగినంత నూనె వడియాలు పెట్టడానికి (ఆప్షనల్)

తయారీ విధానం:

ముందుగా గుమ్మడికాయను శుభ్రంగా కడిగి, దాని తొక్క తీసేయాలి. లోపలి గింజలు, మెత్తటి గుజ్జును పూర్తిగా తొలగించాలి. గుమ్మడికాయను తురుము పీటతో పలుకుగా తురుముకోవాలి. మరీ మెత్తగా కాకుండా కొంచెం బరకగా ఉంటే వడియాలు రుచిగా ఉంటాయి. తురిమిన గుమ్మడి తురుమును ఒక పలుచని కాటన్ గుడ్డలో వేసి గట్టిగా పిండి నీరంతా తీసివేయాలి. ఇది చాలా ముఖ్యమైన దశ. నీరు ఉంటే వడియాలు సరిగ్గా ఎండవు మరియు పాడైపోయే అవకాశం ఉంది.ఒక పెద్ద గిన్నెలో పిండిన గుమ్మడి తురుము వేయాలి. అందులో బియ్యప్పిండి, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, తురిమిన అల్లం, జీలకర్ర రుచికి తగినంత ఉప్పు వేయాలి. ఈ పదార్థాలన్నింటినీ బాగా కలపాలి. పిండి గుమ్మడి తురుముతో కలిసి ముద్దలాగా రావాలి. అవసరమైతే కొద్దిగా బియ్యప్పిండిని కలుపుకోవచ్చు, కానీ మరీ ఎక్కువ పిండి వేయడం వల్ల గుమ్మడి రుచి తగ్గిపోతుంది.

వడియాలకు ప్రిపరేషన్:

ఒక ప్లాస్టిక్ షీట్ లేదా శుభ్రమైన కాటన్ గుడ్డను ఎండలో వేయాలి. మీ చేతులకు కొద్దిగా నూనె రాసుకొని (లేదా నూనె లేకుండానే), తయారుచేసిన మిశ్రమం నుండి చిన్న చిన్న ఉండలుగా తీసుకుని వడియాల ఆకారంలో ఒత్తుకోవాలి. మీకు నచ్చిన ఆకారంలో (చిన్నవి లేదా పెద్దవి) పెట్టుకోవచ్చు. కొందరు గుండ్రంగా పెడతారు, మరికొందరు కొంచెం పొడవుగా పెడతారు. పెట్టిన వడియాలను నేరుగా ఎండలో 2-3 రోజుల పాటు బాగా ఎండబెట్టాలి. ప్రతిరోజూ ఒకసారి వాటిని తిప్పుతూ ఉండాలి, అప్పుడే అన్ని వైపులా సమానంగా ఎండిపోతాయి. వడియాలు గట్టిగా, పూర్తిగా పొడిబారే వరకు ఎండబెట్టాలి. వడియాలు పూర్తిగా ఎండిపోయిన తర్వాత వాటిని ఒక గాలి చొరబడని డబ్బాలో లేదా కవర్లో నిల్వ చేసుకోవాలి. ఇలా నిల్వ చేసుకుంటే చాలా కాలం పాటు తాజాగా ఉంటాయి.

రుచి కోసం మరికొన్ని చిట్కాలు:

మీరు కావాలంటే కొద్దిగా ఇంగువ కూడా కలపవచ్చు. ఇది వడియాలకు మంచి సువాసనను ఇస్తుంది.

కొంతమంది కొత్తిమీర లేదా కరివేపాకు కూడా సన్నగా తరిగి కలుపుతారు.

పచ్చిమిర్చికి బదులుగా కొద్దిగా కారం కూడా వేసుకోవచ్చు.

ఇలా చేస్తే మీ గుమ్మడి వడియాలు చాలా రుచిగా వస్తాయి. వీటిని వేయించుకొని నేరుగా తినవచ్చు లేదా కూరల్లో, పులుసుల్లో వేసుకొని ఆస్వాదించవచ్చు.

ఈ సమయంలో గోళ్లు కత్తిరిస్తున్నారా..? అయితే ఇది మీకోసమే..!

మన ఇంట్లో పెద్దవాళ్లు తరచూ చెప్పే మాట.. రాత్రిపూట గోళ్లు కత్తిరించవద్దని.. ఇది ఒక సాధారణ సూచనలా అనిపించినా.. దీని వెనుక ఉన్న కారణాలు శాస్త్రం, ఆరోగ్యం, సంప్రదాయ విశ్వాసాలతో చాలా అనుబంధం కలిగి ఉంటాయి. ఈ అలవాటు ఎందుకు వచ్చిందో అర్థం చేసుకోవాలి. పురాతన నమ్మకాల ప్రకారం రాత్రిపూట కొన్ని చెడు శక్తులు ఎక్కువగా తిరుగుతాయట. ఆ సమయంలో గోళ్లు కత్తిరిస్తే ఆ శక్తులు మనకు కష్టాలు కలిగిస్తాయని అనుకునేవారు. కొందరు రాత్రిపూట చంద్రుడి శక్తి చాలా ఎక్కువగా ఉంటుందని నమ్ముతారు. గోళ్లు తీసేస్తే ఆ శక్తి తగ్గిపోతుందని కూడా భావించేవారు. శాస్త్రంలో కూడా రాత్రిపూట గోళ్లు కత్తిరించడం వల్ల శరీరం సమతుల్యత దెబ్బతింటుందని చెబుతారు. విద్యుత్ అందుబాటులో లేని రోజులలో రాత్రిపూట వెలుతురు చాలా తక్కువగా ఉండేది. అప్పుడు దీపాల వెలుతురులో గోళ్లు కత్తిరించడం ప్రమాదకరం. ఒక్కసారి తప్పుగా కత్తిరిస్తే వేళ్లకు గాయం అయ్యే అవకాశం ఉండేది. అందుకే రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదని చెప్పారు. ఇది పూర్తిగా భద్రతతో సంబంధం ఉన్న విషయం. సాయంత్రం అయ్యాక మన శరీరం నిద్రపోవడానికి తయారవుతుంది. రోజంతా పని చేసి అలిసిపోయిన శరీరం అప్పుడు రెస్ట్ తీసుకోవాలనుకుంటుంది. అలాంటి టైమ్‌లో పదునైన వస్తువులు పట్టుకోవడం, జాగ్రత్తగా చేయాల్సిన పనులు చేయడం మంచిది కాదు. గోళ్లు కత్తిరించడం అంటే చాలా శ్రద్ధగా చేయాల్సిన పని. అలసటగా ఉన్నప్పుడు సరిగ్గా చేయకపోతే ప్రమాదం జరిగే ఛాన్స్ ఉంది. గోళ్లు కత్తిరించినప్పుడు చిన్న చిన్న ముక్కలు కింద పడతాయి. వాటికి బ్యాక్టీరియా లేదా దుమ్ము అంటుకుని ఉండొచ్చు. పగటిపూట లైట్ లో అవి బాగా కనిపిస్తాయి కాబట్టి వాటిని తీసి పారేయొచ్చు. కానీ రాత్రిపూట మంచం మీద కూర్చొని గోళ్లు కత్తిరిస్తే అవి అక్కడే పడిపోతాయి. పొరపాటున అవి మనం తినే ఆహారంలో కలిసిపోయే ఛాన్స్ ఉంది. అలా జరిగితే ఆరోగ్యం పాడవుతుంది. అంతేకాదు ఆ గోళ్ల ముక్కలకు చీమలు, చిన్న పురుగులు కూడా వస్తాయి. రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదనే సలహా కేవలం మూఢనమ్మకం కాదు. దీనివెనుక భద్రత, పరిశుభ్రత, ఆరోగ్యం, శారీరక స్థితి అన్నీ మిళితమై ఉన్నాయి. పగటిపూట వెలుతురులో గోళు కత్తిరించడం వల్ల గాయాల ప్రమాదం తగ్గుతుంది. అదనంగా పరిశుభ్రంగా ఉండే అవకాశం కూడా ఎక్కువ. నేలపై కాగితం లేదా బట్టను పరచి ఆపై కత్తిరిస్తే గోళ్లు ఒక్కచోటే చేరుతాయి. మన పెద్దల సూచనను నిర్లక్ష్యం చేయకుండా వెలుతురు ఉన్న సమయంలో గోళ్లు కత్తిరించటం మంచి అలవాటు.

జుట్టు రాలడం ఆగాలంటే ఈ నీళ్లు తాగాల్సిందే..! ఇది మంచి టానిక్ లా పని చేస్తుంది..!

ప్రతి ఒక్కరికి ఆరోగ్యంగా మెరిసే జుట్టు కావాలని ఉంటుంది. ఈ రోజుల్లో జుట్టు రాలడం, పెరగకపోవడం, బలహీనత వంటి సమస్యలు చాలా మందిలో కనిపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో సహజమైన మునగ ఆకుల నీరు బాగా ఉపయోగపడుతుంది. దీన్ని తాగడం వల్ల జుట్టు బలంగా మారుతుంది. మునగ ఆకులు విటమిన్ %ూా, జ, జు, ధీ% లను అందిస్తాయి. ఇందులో ఐరన్, జింక్, అమైనో ఆమ్లాలు కూడా ఉంటాయి. ఇవి అన్ని కలిసి జుట్టు మూలాలను బలంగా మార్చడంలో సహాయపడతాయి. ఆకులలో ఉండే పోషకాలు జుట్టు ఎదుగుదలకు అవసరమైన సహజ మార్గం అందిస్తాయి. మునగ గింజలు కూడా శక్తివంతంగా పనిచేస్తాయి. మునగ ఆకుల నీటిని తాగడం వల్ల శరీరానికి శక్తి వస్తుంది. జీర్ణక్రియ మెరుగవుతుంది. తల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. జుట్టు బలంగా, మెత్తగా, ప్రకాశవంతంగా మారుతుంది. తలలో కొత్త జుట్టు మొదలవుతుంది. ఇది సాధారణంగా రసాయనాలు వాడకుండా చక్కగా పెరిగే సహజ మార్గం. గుప్పెడు తాజా మునగ ఆకులను తీసుకొని శుభ్రంగా కడగాలి. వీటిలో ఉండే మురికి తొలగించాలి. తరువాత రెండు కప్పుల నీటిని మరిగించాలి. నీరు మరిగిన తర్వాత అందులో ఆకులను వేసి 10 నిమిషాలు ఇంకా మరిగించాలి. తరువాత వడకట్టి నీరు చల్లార్చి తాగాలి. దీనిని ఖాళీ కడుపుతో తీసుకుంటే బాగా పని చేస్తుంది. మునగకాయలను చిన్న ముక్కలుగా రెండు కట్ చేసుకోవాలి. ఇప్పుడు రెండు కప్పుల నీటిని మరిగించి అందులో ఈ ముక్కలు వేసి 10 నిమిషాలు మరిగించాలి. తరువాత వడకట్టి చల్లబర్చాలి తాగాలి. ఉదయం ఖాళీ కడుపుతో తాగాలి. ఒక కప్పుతో మొదలుపెట్టి, క్రమంగా రెండు కప్పుల వరకు తీసుకోవచ్చు. రుచి సరిగా అనిపించకపోతే తేనె లేదా నిమ్మరసం కొద్దిగా వేసుకోవచ్చు. దీన్ని వారంలో మూడుసార్లు తాగినా సరిపోతుంది. క్రమంగా రెండు నెలలు తాగితే మంచి ఫలితాలు కనిపిస్తాయి. మునగ నీటిని తాగడమే కాకుండా.. తల కడుక్కోవడానికి కూడా వాడొచ్చు. తలపై ఈ నీటిని పోస్తే తల చర్మం చల్లగా ఉంటుంది. దీంతో తలలో రక్త ప్రసరణ మెరుగవుతుంది. జుట్టు బలంగా మారుతుంది. మునగ నీటిలో విటమిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరంలో ఉన్న విషాలను బయటకు పంపుతుంది. చర్మానికి మెరుపు తీసుకువస్తుంది. జుట్టు ఎదుగుదల క్రమంగా మెరుగవుతుంది.

ఇంట్లోనే తక్కువ ఖర్చుతో జుట్టు సమస్యలకు చెక్ పెట్టొచ్చు..!

అరటి పండు తిన్నాక మిగిలే తొక్కను చాలా మంది వ్యర్థంగా వదిలేస్తారు. కానీ అది జుట్టు సంరక్షణలో అద్భుత ఫలితాలు ఇస్తుంది. సహజంగా దొరికే ఈ తొక్కను సరైన రీతిలో వాడితే జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. తల చర్మానికి పోషణ ఇస్తూ కొత్త జుట్టు పెరగడంలో సహాయపడుతుంది. అరటి పండు తిన్నాక మిగిలిపోయే తొక్కను చాలా మంది విసిరేస్తారు. కానీ అదే తొక్క జుట్టుకు అద్భుతంగా పనిచేస్తుంది. సరైన రీతిలో వాడితే ఇది జుట్టు రాలడాన్ని తగ్గించటమే కాకుండా కొత్త జుట్టు పెరగడంలో సహాయపడుతుంది. ఆరోగ్యంగా జుట్టు పెరగాలంటే దీన్ని ఉపయోగించడం మంచిది.

అరటి తొక్కలో చాలా పోషకాలు

పొటాషియం.. ఇది తలపై తేమను నిలుపుతుంది. తల చర్మం పొడి కాకుండా ఉండేలా చూస్తుంది.

మెగ్నీషియం.. ఇది తల చర్మంలో రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది.

విటమిన్ ఇవి జుట్టు ఫోలికల్స్ కు బలం ఇస్తాయి.

ఇవి జుట్టు రాలే సమస్య తగ్గించడంలో సహాయపడతాయి.

హెయిర్ మాస్క్

పండిన అరటి తొక్క 1, కొబ్బరి నూనె 1 టీస్పూన్, తేనె 1 టీస్పూన్. ఈ మూడు పదార్థాలను బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని తలకు పట్టించి 30 నిమిషాలు ఉంచాలి. తర్వాత తల శుభ్రంగా కడగాలి. ఇది తలకు పోషణ అందించి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.

అరటి తొక్క వాటర్ వాష్

అరటి తొక్క 1, నీరు 2 కప్పులు. అరటి తొక్కను నీటిలో 10 నిమిషాలు మరిగించాలి. చల్లారిన తర్వాత ద్రవాన్ని వడకట్టాలి. ఈ నీటిని చల్లార్చి తల కడిగిన తర్వాత చివరిగా తలపై పోయాలి. ఇది తల చర్మాన్ని తేమగా ఉంచుతుంది. జుట్టు మెత్తగా మారుతుంది.

అరటి తొక్కతో ఆయిల్

అరటి తొక్క 1, కొబ్బరి లేదా ఆలివ్ నూనె అర కప్పు. ఒక చిన్న పాత్రలో నూనె వేడి చేయాలి. అందులో తొక్క వేసి 10 నిమిషాలు మరిగించాలి. మరిగిన తరువాత వడకట్టి ఒక సీసాలో నిల్వ చేయాలి. ఈ నూనెను తలకు అప్లై చేసి అరగంట తర్వాత తల కడిగితే జుట్టు కాంతివంతంగా మారుతుంది. మీ తల చర్మం సున్నితంగా ఉంటే.. ఈ నూనెను మొదట కొద్దిగా పరీక్షించి చూడటం మంచిది. ఈ నూనెను ఉపయోగించే ముందు చల్లబరచాలి. సాధారణంగా వారానికి ఒక్కసారి ఈ నూనెను వాడితే సరిపోతుంది. అంతకంటే ఎక్కువగా ఉపయోగించాల్సిన అవసరం లేదు. కేవలం అరటి తొక్కతో ఇంట్లోనే తక్కువ ఖర్చుతో జుట్టు సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. దీనిలో రసాయనాలు లేవు, సైడ్ ఎఫెక్టు కూడా ఉండవు. కొద్దికాలం పాటు క్రమంగా వాడితే జుట్టులో మంచి మార్పు కనిపిస్తుంది. ఈ పదార్థాలు సహజమైనవే అయినా..

దంత సమస్యలకు దంత్ కాంతి ఒక దివ్యౌషధం.. ఇంటర్నేషనల్ జర్నల్‌లో కీలక విషయాలు!



మీరు ఏ టూత్‌పేస్ట్ వాడతారు? ఇది మీకు ఏ రకమైన టూత్‌పేస్ట్ అవసరమో దానిపై ఆధారపడి ఉంటుంది. దంత్ కాంతి టూత్‌పేస్ట్‌పై జరిగిన పరిశోధనలో ఆయుర్వేద పద్ధతిలో దంతాలను ఆరోగ్యంగా ఉంచే అన్ని లక్షణాలు దీనికి ఉన్నాయని పేర్కొంది. పతంజలి పరిశోధనా సంస్థ చేసిన పరిశోధనలో ఈ టూత్‌పేస్ట్ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. దంతాలను శుభ్రం చేసుకోవడం నుండి అనేక చిన్న సమస్యలను పరిష్కరించడం వరకు, మనం టూత్‌పేస్ట్‌ను ఉపయోగిస్తాం. ప్రస్తుతం మార్కెట్లో చాలా కంపెనీల టూత్‌పేస్టులు అందుబాటులో ఉన్నాయి. ఆరోగ్యంగా ఉండాలంటే కొందరు దంతాల ఆరోగ్యానికి ఇది ఉత్తమమని పేర్కొంటున్నారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా, పతంజలి దంత్ కాంతి టూత్‌పేస్ట్ ప్రజల ఎంపికగా ఉంది. ఆయుర్వేద లక్షణాల వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా, ఇప్పుడు చాలా మంది దీనిని ఉపయోగిస్తున్నారు. ఈ విషయంలో ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ మల్టీ-డిస్‌ప్లే ఎడ్యుకేషన్ రీసెర్చ్‌లో ఒక అధ్యయనం కూడా ప్రచురించింది. ఇది దంత్ కాంతి ఇతర టూత్‌పేస్ట్‌ల కంటే మెరుగైనదని, ప్రజలలో దాని డిమాండ్ కూడా పెరుగుతోందని పేర్కొంది. మంచి దంత ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పతంజలి దంత్ కాంతి ఉత్తమమైనది. ఇది అనేక చిన్న దంత సమస్యలను కూడా సులభంగా నయం చేస్తుంది. మీ దంతాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే మీరు దానిని ఉపయోగించాలి. దంతాలు మెరుస్తూ ఉండటం వల్ల దుర్వాసన, దంతాలలో క్రిమికీటకాలను నివారిస్తుంది. ఇది దంతాల బలహీనతకు, దంతాల పసుపు రంగుకు చికిత్స చేస్తుందని పేర్కొంది. ప్రత్యేకత ఏమిటంటే దంత్ కాంతి టూత్‌పేస్ట్ ఆయుర్వేద సూత్రాల ఆధారంగా తయారు చేయడం జరిగింది. ఇందులో ఆయుర్వేద మూలికలను ఉపయోగించారు. దంత్ కాంతితో పోటీ పడటానికి, బహుళజాతి కంపెనీలు కూడా ఆయుర్వేద టూత్‌పేస్ట్‌ను మార్కెట్లోకి విడుదల చేయాల్సి వచ్చింది. ఇతర టూత్‌పేస్టుల కంటే దంత్ కాంతి టూత్‌పేస్ట్ ఎక్కువగా అమ్ముడవుతోందని పరిశోధనలు చెబుతున్నాయి. అది అందుబాటులో లేని చాలా ప్రదేశాలలో, అక్కడ నివసించే ప్రజలు దానిని దూరం నుండి కొంటారు. దంత్ కాంతి అమ్మకాలు అనేక కోట్లు పెరిగాయని పరిశోధన పేర్కొంది. ఇతర టూత్‌పేస్టలతో పోలిస్తే ప్రజలు దంత్ కాంతిని ఉపయోగించడానికి ఇష్టపడతారు. దీనికి ప్రధాన కారణం ఇది పూర్తిగా ఆయుర్వేద, దేశీయమైనది. దాంత్ కాంతి టూత్‌పేస్ట్‌లో వేప, లవంగం, అకేసియా, పుదీనా వంటి సహజ పదార్థాలు చేర్చడం జరిగింది. ఇది దంతాల రక్షణకు, అందం రెండింటికీ ప్రభావవంతంగా ఉంటుంది. దంత్ కాంతి మంచి ప్రయోజనాల కారణంగా, దాని మార్కెట్ వాటా కూడా పెరుగుతోంది. ఇది 11% మార్కెట్ వాటాను కలిగి ఉంది. దాని ఆయుర్వేద పదార్థాల కారణంగా ఇతర పెద్ద బ్రాండ్‌ల కంటే మెరుగ్గా రాణిస్తోంది. అందుకే దంత్ కాంతికి డిమాండ్ పెరుగుతోంది. 41% మంది వినియోగదారులు దంత్ కాంతిని దాని ఆయుర్వేద పదార్థాల కారణంగా ఉపయోగిస్తున్నారు. 89% మంది వినియోగదారులు పతంజలి పట్ల బ్రాండ్ విధేయతను కలిగి ఉన్నారు. బ్యాక్టీరియాతో పోరాడటానికి, బలమైన దంతాలను పొందడానికి ఇతర కంపెనీల టూత్‌పేస్ట్ కంటే దంత్ కాంతి మంచిది. అందుకే ప్రజలు దీనిని ఉపయోగిస్తున్నారు. 32% కస్టమర్లు తమ స్వంత అభీష్టానుసారం కొనుగోలు చేస్తున్నారు. అయితే 26% కొనుగోలు నిర్ణయం తల్లిదండ్రులచే ప్రభావితమవుతుంది. దంత్ కాంతి దంతాలపై ఎలాంటి దుష్ప్రభావాలను కలిగించదు. ఈ కారణంగా, ప్రజలలో దీని డిమాండ్ నిరంతరం పెరుగుతోంది

హోమ్‌లోన్ తీసుకుంటున్నారా? అప్లయ్ చేసే ముందు ఈ జాగ్రత్తలు పాటించడం మస్ట్..!

ఇల్లు కొనడం అనేది భారతదేశంలోని మధ్య తరగతి ప్రజలకు ఓ చిరకాల కోరిక. ఏళ్లుగా పొదుపు చేసుకున్న డబ్బుతో పాటు హోమ్ లోన్స్ తీసుకుని మరీ సొంతింటి కలను నెరవేర్చుకుంటూ ఉంటారు. అయితే హోమ్ లోన్స్ చెల్లింపు అనేది దీర్ఘకాలికంగా ఉంటుంది. కాబట్టి వడ్డీ విషయంలో ఒక్క శాతం తగ్గినా పెద్ద మొత్తంలో లాభం పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో హోమ్ లోన్ తీసుకునే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో? తెలుసుకుందాం. మీకు రుణం మంజూరు చేయాలంటే బ్యాంకులు ముఖ్యంగా మీ సిబిల్ స్కోర్‌ను తనిఖీ చేస్తాయి. ఈ నేపథ్యంలో హోమ్ లోన్ తీసుకునే ముందుకు సిబిల్ వెబ్‌సైట్ లేదా ఏదైనా ఇతర అధికారికంగా ఆమోదించిన రేటింగ్ ఏజెన్సీ నుంచి మీ క్రెడిట్ హిస్టరీను డౌన్‌లోడ్ చేసుకోవాలి. మీ స్కోర్ మంచిగా ఉంటే తక్కువ వడ్డీకు రుణం పొందవచ్చు. మీకు రుణం మంజూరు చేయాలంటే బ్యాంకులు ముఖ్యంగా మీ సిబిల్ స్కోర్‌ను తనిఖీ చేస్తాయి. ఈ నేపథ్యంలో హోమ్ లోన్ తీసుకునే ముందుకు సిబిల్ వెబ్‌సైట్ లేదా ఏదైనా ఇతర అధికారికంగా ఆమోదించిన రేటింగ్ ఏజెన్సీ నుంచి మీ క్రెడిట్ హిస్టరీను డౌన్‌లోడ్ చేసుకోవాలి. మీ స్కోర్ మంచిగా ఉంటే తక్కువ వడ్డీకు రుణం పొందవచ్చు.

1 / 5

హోమ్ లోన్ తీసుకునే ముందు క్రెడిట్ కార్డు బిల్లులు, ఈఎంఐలు లేదా ఇతర రుణాలు ఏవైనా బకాయిలు ఉంటే వాటిని వాటి గడువు తేదీలలోపు చెల్లించాలి. ఈ చెల్లింపులు మిస్ అయితే మీ క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది. హోమ్ లోన్ తీసుకునే ముందు క్రెడిట్ కార్డు బిల్లులు, ఈఎంఐలు లేదా ఇతర రుణాలు ఏవైనా బకాయిలు ఉంటే వాటిని వాటి గడువు తేదీలలోపు చెల్లించాలి. ఈ చెల్లింపులు మిస్ అయితే మీ క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది.

2 / 5

మీకు క్రెడిట్ కార్డులు ఉంటే మీ వినియోగ నిష్పత్తిని మీ క్రెడిట్ పరిమితిలో 50 శాతం కంటే తక్కువగా ఉంచడానికి ప్రయత్నించాలి. క్రెడిట్ కార్డు అధికంగా వినియోగిస్తే మీరు క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది. మీకు క్రెడిట్ కార్డులు ఉంటే మీ వినియోగ నిష్పత్తిని మీ క్రెడిట్ పరిమితిలో 50 శాతం కంటే తక్కువగా ఉంచడానికి ప్రయత్నించాలి. క్రెడిట్ కార్డు అధికంగా వినియోగిస్తే మీరు క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది.

3 / 5

మీ లోన్ రీ పేమెంట్ సామర్థ్యాన్ని నిర్ణయించడానికి బ్యాంకర్లు మీ స్థిర ఆదాయ నిష్పత్తి (ఎఫ్ఓఐఆర్)ని పరిశీలిస్తారు. మీకు కొనసాగుతున్న వ్యక్తిగత రుణాలు లేదా ఇతర ఈఎంఐలు ఉంటే దరఖాస్తు చేసుకునే ముందు వాటిని ముందస్తుగా చెల్లించి మూసివేయడానికి ప్రయత్నించాలి. ఇలా చేస్తే మీ లోన్ రీపేమెంట్ సామర్థ్యం మెరుగ్గా ఉంటుంది. మీ లోన్ రీ పేమెంట్ సామర్థ్యాన్ని నిర్ణయించడానికి బ్యాంకర్లు మీ స్థిర ఆదాయ నిష్పత్తి (ఎఫ్ఓఐఆర్)ని పరిశీలిస్తారు. మీకు కొనసాగుతున్న వ్యక్తిగత రుణాలు లేదా ఇతర ఈఎంఐలు ఉంటే దరఖాస్తు చేసుకునే ముందు వాటిని ముందస్తుగా చెల్లించి మూసివేయడానికి ప్రయత్నించాలి. ఇలా చేస్తే మీ లోన్ రీపేమెంట్ సామర్థ్యం మెరుగ్గా ఉంటుంది.

4 / 5

మీరు లోన్ తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నప్పుడు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను తరచూగా సందర్శిస్తూ ఉంటారు. అయితే మీరు వెళ్లిన ప్రతిసారీ వారు మీ క్రెడిట్ హిస్టరీ తీస్తారు. కాబట్టి మీరు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను ఓ పది రోజుల్లో తెలుసుకుంటే మీ క్రెడిట్ హిస్టరీపై పెద్దగా ప్రభావం ఉండదు. మీరు లోన్ తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నప్పుడు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను తరచూగా సందర్శిస్తూ ఉంటారు. అయితే మీరు వెళ్లిన ప్రతిసారీ వారు మీ క్రెడిట్ హిస్టరీ తీస్తారు. కాబట్టి మీరు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను ఓ పది రోజుల్లో తెలుసుకుంటే మీ క్రెడిట్ హిస్టరీపై పెద్దగా ప్రభావం ఉండదు.

రాత్రికి రాత్రే దుకాణం సర్దేసిన దుబాయ్ కంపెనీ.. పెట్టుబడిదారులకు కుచ్చుటోపీ..!



ప్రపంచవ్యాప్తంగా పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో ప్రజలు పెట్టుబడి వైపు ఆసక్తి చూపుతున్నారు. కొంత మంది బ్రోకరేజ్ సంస్థల ద్వారా స్టాక్ మార్కెట్స్‌లో పెట్టుబడి పెడుతూ ఉంటారు. ఈ బ్రోకరేజ్ సంస్థలు వివిధ దేశాల నుంచి సేవలు అందిస్తూ ఉంటాయి. ఈ తరహా బ్రోకరేజ్ సంస్థ ఒకటి దుబాయ్‌లో దుకాణం ఎత్తేసింది. దీంతో పెట్టుబడిదారులు కోట్లాది రూపాయలు నష్టపోయారు. దుబాయ్ కేంద్రంగా పనిచేస్తున్న బ్రోకరేజ్ సంస్థ రాత్రికి రాత్రే దుకాణ సర్దేయడంతో పెట్టుబడిదారులు రోడ్డుపై పడ్డారు. దుబాయ్ బిజినెస్ బేలోని ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు క్యాపిటల్ గోల్డెన్ టవర్. ఈ టవర్‌లోని సూట్ 302 ఖాళీగా దర్శనమిస్తుంది. కొన్ని వారాల క్రితం ఈ సూట్ గల్ఫ్ ఫస్ట్ కమర్షియల్ బ్రోకర్లకు నిలయంగా ఉండేది. పెట్టుబడిదారులను నిండా ముంచుతూ ఇప్పుడూ ఆ సంస్థ మూసేసి నిర్వాహకులు పారిపోయారని పలు న్యూస్ ఐటమ్స్ ద్వారా కనిపిస్తుంది. గత నెల వరకు గల్ఫ్ ఫస్ట్ దుబాయ్ సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్‌లోని క్యాపిటల్ గోల్డెన్ టవర్లోని సూట్లు 302, 305 లలో దాదాపు 40 మంది ఉద్యోగులతో కార్యకలాపాలు నిర్వహించే వారు. పెట్టుబడిదారులను కోల్డ్-కాలింగ్ చేయడంతో ఫారెక్స్ పెట్టుబడులను ప్రోత్సహించడం కోసం ఉద్యోగులు పని చేశారు. దుబాయ్‌లో మూతపడిని ఈ సంస్థలో కొందరు భారతీయులు కూడా పెట్టుబడిపెట్టినట్లు తెలుస్తుంది. మొహమ్మద్, ఫయాజ్ పోయల్ కేరళకు చెందిన ప్రవాసులు వీరు గల్ఫ్ ఫస్ట్ కమర్షియల్ బ్యాంకర్స్ ద్వారా 75,000 డాలర్ల పెట్టుబడి పెట్టారు. అయితే కొన్ని రోజులుగా సంస్థ గురించి ఎలాంటి ఆచూకీ లేకపోవడంతో వారు సంస్థ ఆఫీస్‌కు వెళ్లి చూసి షాక్ అయ్యారు. ముఖ్యంగా ఈ సంస్థలోని ఉద్యోగులు పెట్టుబడిదారులకు ఫోన్ చేసి తక్కువ ప్రారంభ పెట్టుబడితో పెద్ద స్థాయిలో లాభాలు వస్తాయని పేర్కొని పెట్టుబడులు పెట్టాలని కోరుతున్నారు. మొదట్లో భారీ స్థాయిలో లాభాలు రావడంతో పెట్టుబడికి ముందుకు వచ్చారు. అలాగే మొదట్లో పెట్టుబడిదారులకు నమ్మకం కలిగించేందుకు పెట్టుబడులపై వచ్చిన లాభాలు కూడా ఉపసంహరించుకునే అవకాశాన్నికూడా కల్పించింది. అయితే క్రమేపి పెట్టుబడులను ఉపసంహరించుకునేందుకు వీలు లేకుండా చేసి ప్రమాదకర ట్రేడ్స్‌లో పెట్టుబడి పెట్టేలా చేశారని వాపోతున్నారు. సిగ్మా-వన్ క్యాపిటల్ ద్వారా పెట్టుబడి పెట్టమని గల్ఫ్ ఫస్ట్ కమర్షియల్ బ్రోకర్స్ క్లయింట్లను ప్రోత్సహిస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఈ బ్రోకరేజ్ సంస్థ ద్వారా జీవితకాల పొదుపు పథకాల్లో పెట్టుబడి పెట్టిన వారు పెద్ద సంఖ్యలో నష్టపోయారని చెబుతున్నారు. ఈ కంపెనీలో దాదాపు 50,000 డాలర్లు కోల్పోయిన మొహమ్మద్ అనే మరో పెట్టుబడిదారుడు మాట్లాడుతూ గల్ఫ్ ఫస్ట్, సిగ్మా-వన్ పేర్లను పరస్పరం మార్చుకుని, ఒకే కంపెనీలాగా ఉపయోగించారని చెప్పాడు. ఈ ఘటపై అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే సిగ్మా-వన్ క్యాపిటల్కు డీఎఫ్ఎస్ఏ లేదా ఎస్‌సీఏ అధికారం లేదని నిర్ధారించారు. మొత్తం మీద ఈ దుబాయ్ కంపెనీ చాలా దేశాల్లోని పెట్టుబడిదారులు నిండా ముంచినట్లు తెలుస్తుంది.

రైతులకు గుడ్‌న్యూస్.. పీఎం కిసాన్ డబ్బులు మళ్లీ అప్పుడే.. ఈ లిస్టులో మీ పేరుందా?



దేశంలోని లక్షలాది మంది రైతులకు ఆర్థిక చేయూతను అందించే కేంద్ర ప్రభుత్వ పథకం, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి. ఈ పథకం కింద అర్హులైన రైతులకు ఏటా రూ. 6,000 చొప్పున మూడు విడతలుగా (ఒక్కొక్కటి రూ. 2,000) నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ చేస్తారు. ఇప్పటికే 19 విడతలు విడుదల కాగా, ఇప్పుడు రైతులు 20వ విడత కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 20వ విడత ఎప్పుడు విడుదల కానుంది? లబ్ధిదారులు తమ పేరును ఎలా తనిఖీ చేసుకోవాలి? వంటి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం. పీఎం కిసాన్ పథకం 2019 ఫిబ్రవరిలో ప్రారంభమై, దేశంలోని సన్నకారు, మధ్యతరహా రైతులకు ఆర్థికంగా మద్దతు ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. ఈ పథకం ద్వారా మధ్యవర్తులు లేకుండా నేరుగా రైతుల ఖాతాలకు నగదు బదిలీ జరుగుతుంది. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రూ. 2,000 చొప్పున, ఏడాదికి మొత్తం రూ. 6,000 రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయి.

20వ విడత ఎప్పుడు విడుదల అవుతుంది?

పీఎం కిసాన్ పథకం కింద 19వ విడత నిధులు 2025 ఫిబ్రవరి 24న విడుదలయ్యాయి. ఈ పథకం ప్రకారం ప్రతి నాలుగు నెలలకోసారి నిధులు విడుదల అవుతాయి. ఈ లెక్కన, 20వ విడత నిధులు 2025 మే/జూన్ నెలలో విడుదలయ్యే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, ప్రభుత్వం అధికారికంగా తేదీని ప్రకటించాల్సి ఉంది. ఈసారి కూడా సుమారు 9.8 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరే అవకాశం ఉంది.

లబ్ధిదారులు తప్పనిసరిగా చేయాల్సినవి:

పీఎం కిసాన్ లబ్ధిదారులు అందరూ తప్పనిసరిగా తమ ఈ-కేవైసీని పూర్తి చేసుకోవాలి. ఆధార్ ఆధారిత ఈ-కేవైసీ పీఎం కిసాన్ పోర్టల్‌లో అందుబాటులో ఉంది. లేదా సమీపంలోని (కామన్ సర్వీస్ సెంటర్) ద్వారా బయోమెట్రిక్ ఆధారిత ఈ-కేవైసీని పూర్తి చేసుకోవచ్చు. మీ బ్యాంకు ఖాతాకు ఆధార్ నంబర్ లింక్ అయి ఉందో లేదో తనిఖీ చేసుకోండి. మీ భూమి రికార్డులు సరిగ్గా ఉన్నాయో లేదో, అవి ధృవీకరించబడ్డాయో లేదో చూసుకోండి. ఈ ప్రక్రియలు పూర్తి చేయకపోతే మీకు 20వ విడత నిధులు రాకపోవచ్చు.

మీ పేరును ఎలా తనిఖీ చేసుకోవాలి?

మీ పేరు లబ్ధిదారుల జాబితాలో ఉందో లేదో తనిఖీ చేసుకోవడానికి ఈ క్రింది దశలను అనుసరించండి:

ముందుగా, పీఎం కిసాన్ అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించండి.

హోమ్‌పేజీలో "ఫార్మర్స్ కార్నర్ విభాగానికి వెళ్లండి.

అక్కడ "బెనిఫిషియరీ లిస్ట్ లేదా "నో యువర్ స్టేటస్ ఆప్షన్‌పై క్లిక్ చేయండి.

మీ రాష్ట్రం, జిల్లా, ఉప-జిల్లా, బ్లాక్ మరియు గ్రామాన్ని ఎంచుకోండి.

"గెట్ రిపోర్ట్ లేదా "గెట్ డేటా పై క్లిక్ చేయండి.

ఇప్పుడు మీ పేరు లబ్ధిదారుల జాబితాలో ఉందో లేదో తనిఖీ చేసుకోవచ్చు. ఏదైనా సందేహాలుంటే, పీఎం కిసాన్ హెల్ప్‌లైన్ నంబర్లు 155261 లేదా 011-24300606 కు కాల్ చేయవచ్చు ఈమెయిల్ చేయవచ్చు.

రిటైర్మెంట్ తర్వాత ప్రతి నెలా ఆదాయం.. వారికి ఆ పథకంతో వరం

ఉద్యోగ విరమణ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత కీలకమైన, తప్పనిసరి అయిన ఘట్టం. ఉద్యోగం చేసేటప్పుడు ప్రతి నెలా ఆదాయం పొందుతారు. విరమణ తర్వాత అది ఆగిపోతుంది. వయసు పైబడడంతో అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఆదాయం తగ్గిపోవడంతో పాటు వైద్య ఖర్చులు పెరుగుతాయి. ఇలాంటి సమయంలో చక్కని ప్రణాళిక వేసుకుంటే విశ్రాంత జీవితాన్ని సంతోషంగా గడపొచ్చు. ఉద్యోగ విరమణ తర్వాత ఆర్థిక స్థిరత్వం కొరుకునే సీనియర్ సిటిజన్లకు కేంద్రం ప్రభుత్వం సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్ సీఎస్ఎస్) అనే పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. దీని ఉపయోగాలు, ఇతర వివరాలు ఇలా ఉన్నాయి. సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ ద్వారా అనేక ప్రయోజనాలు కలుగుతాయి. ఇది ప్రభుత్వ మద్దతు కలిగిన ఫిక్స్ డ్ డిపాజిట్ పథకం. సీనియర్ సిటిజన్లకు హామీ ఇచ్చిన రాబడిని అందిస్తుంది. ఈ పథకంలో చేరడానికి 60 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసున్నవారు అర్హులు. సూపర్ యాన్యుయేషన్, వీఆర్ఎస్, స్పెషల్ వీఆర్ఎస్ కింద పదవీ విరమణ చేస్తే 55 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు చేరవచ్చు. రిటైర్డ్ డిఫెన్స్ సర్వీసెస్ సిబ్బందికి 50 ఏళ్ల నుంచే అవకాశం కల్పించారు. వ్యక్తిగతంగా లేదా జీవిత భాగస్వామితో కలిసి ఎస్సీఎస్ఎస్ ఖాతాను తీసుకోవచ్చు. కనీసం రూ.1000, గరిష్టంగా రూ.30 లక్షల వరకూ డిపాజిట్ చేయవచ్చు. ఖాతా కాల పరిమితి ఐదేళ్లు ఉంటుంది. అవసరమైతే మరో మూడేళ్లు పొడిగించుకోవచ్చు. ఏటా ఏప్రిల్, జూలై, అక్టోబర్, జనవరి నెలల మొదటి పనిదినంలో వడ్డీని చెల్లిస్తారు. ఆ సమయంలో క్లెయిమ్ చేసుకోకపోతే వడ్డీ పెరగదు. కొన్ని సమయాల్లో నిబంధనలకు లోబడి ఏడాది తర్వాత ఖాతాను మూసివేయవచ్చు. ఈ పథకం వల్ల వడ్డీతో పాటు కొన్ని ఇతర ప్రయోజనాలు లభిస్తాయి. సీనియర్ సిటిజన్ (తల్లి) కు పన్ను మినహాయింపులు అందజేస్తారు. దీనిలో పెట్టుబడికి సెక్షన్ 80 సీ కింద ఏడాదికి రూ.1.50 లక్షల వరకూ మినహాయింపు ఇస్తారు. అయితే వడ్డీ రూపంలో వచ్చే ఆదాయానికి పన్ను కట్టాలి. దీనిలోనూ రూ.50 వేల వరకూ పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. కాగా.. ఈ పథకంలో పెట్టుబడి కోసం కుమారుడు లేదా కుమార్తె తమ సీనియర్ సిటిజన్ తల్లికి ఇచ్చే బహుమతి ఏదైనా ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 56 ప్రకారం పన్ను రహితంగా ఉంటుంది. ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులు, పోస్టాఫీసుల్లో చాలా సులభంగా ఎస్సీఎస్ఎస్ ఖాతాలను తెరవొచ్చు. ముందుగా సమీపంలోని బ్రాంచ్ కు వెళ్లి, దరఖాస్తు ఫారంలో వివరాలు నింపాలి. మీ పాన్ కార్డు, పాస్ పోర్టు సైజు ఫొటో, చిరునామా రుజువులు అందజేయాలి. ఖాతాలో రూ.లక్ష కంటే తక్కువ డిపాజిట్ చేస్తే నగదు అందజేయవచ్చు. ఆ పరిమితి దాటితే చెక్కు ద్వారా సొమ్ము అందజేయాలి. ఖాతా తెరిచిన తర్వాత మీకు పాస్ పుస్తకం అందజేస్తారు.

భారతదేశ ఆయుధాలపై ప్రపంచ దేశాల ఆసక్తి.. గణనీయంగా పెరిగిన ఎగుమతులు

భారతదేశంలో తయారీ రంగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్, ఇండియా పరస్పర సైనిక చర్యతో ఇండియా పవర్ ఏంటో? ప్రపంచ దేశాలకు తెలిసింది. దీంతో చాలా దేశాలు భారతదేశంలో తయారయ్యే రక్షణ రంగ ఉత్పత్తుల కొనుగోలుకు ముందుకు వస్తున్నాయి. ఆపరేషన్ సింధూర్ ఎఫెక్ట్ వల్లే కాకుండా ముందు నుంచే అంటే ఓ పదేళ్ల నుంచే రక్షణ రంగ ఉత్పత్తులు భారీగా పెరుగుతున్నాయి. భారతదేశంలో గత 11 సంవత్సరాల్లో దాదాపు 100 దేశాలకు భారతదేశం చేసిన రక్షణ ఎగుమతులు 34 రెట్లు పెరిగాయి, 2014 ఆర్థిక సంవత్సరంలో రూ.686 కోట్ల నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో రూ.23,622 కోట్లకు చేరుకున్నాయి. ముఖ్యంగా పారిశ్రామిక లైసెన్సింగ్ విధానాన్ని సరళీకృతం చేయడం, లైసెన్స్ పాలన నుంచి భాగాలను తొలగించడం, పరికరాల ఎగుమతులకు నియమాలను సడలించడం వంటి అనేక విధాన చర్యలు భారతదేశం రక్షణ పరికరాల నికర దిగుమతిదారు నుంచి ఎగుమతిదారుగా మారడానికి దోహదపడ్డాయని నిపుణులు పేర్కొంటున్నారు. దేశ రక్షణ పరికరాలు తాజా సాంకేతిక పరిజ్ఞానంతో బాగా అనుసంధానించి ఉండడం వల్ల భారతదేశ రక్షణ ఎగుమతులు ప్రస్తుతం ఉన్న దానికంటే చాలా ఎక్కువ వేగంతో పెరుగుతాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 2025 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ రక్షణ ఎగుమతులు రికార్డు స్థాయిలో రూ.23,622 కోట్లకు పెరిగాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.21,083 కోట్ల నుంచి 12 శాతం పెరిగి ఈ స్థాయికు చేరాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత 2026 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ రక్షణ రంగ ఎగుమతులు రూ.30,000 కోట్లు దాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2029 నాటికి రక్షణ ఎగుమతులను రూ.50,000 కోట్లకు పెంచాలని రక్షణ మంత్రిత్వ శాఖ లక్ష్యంగా పెట్టుకుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. గతంలో భారతదేశం రక్షణ రంగ ఉత్పత్తుల కోసం ఎక్కువగా దిగుమతులపై ఆధారపడేది. అయితే గత పదేళ్లల్లో ప్రభుత్వ చర్యలతో ఎగుమతులు చేసే స్థాయికు ఎదిగింది. గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 80 దేశాలకు భారతదేశ తయారీ రక్షణ రంగ ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయని రక్షణ మంత్రిత్వ శాఖ ఏప్రిల్ 1న ఒక ప్రకటనలో తెలిపింది. భారతదేశంలో బ్రహ్మోస్‌తో పాటు ఇతర బాలిస్టిక్ క్షిపణులైన కే4, కే15, ఆర్టిలరీ గన్స్, టెక్ ఎనేబుల్డ్ రైఫిల్స్ ఇతర దేశాలను ఆకర్షిస్తున్నాయని నిపునులు చెబుతున్నారు .రక్షణ మంత్రిత్వ శాఖ ఏప్రిల్ నెలలో విడుదల చేసిన ప్రకటనలో రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలు 2025 ఆర్థిక సంవత్సరంలో తమ ఎగుమతుల్లో 42.9 శఆతం గణనీయమైన పెరుగుదలను చూపించాయని పేర్కొంది. 2025 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఎగుమతుల్లో ప్రైవేట్ రంగంతో పాటు డీపీఎస్‌యూలు వరుసగా రూ.15,233 కోట్లు, రూ.8,389 కోట్లు వాటాను సాధించాయి. అయితే 2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గణాంకాలు వరుసగా రూ.15,209 కోట్లు, రూ.5,874 కోట్లుగా ఉన్నాయి. ముఖ్యంగా రక్షణ ఎగుమతులు 21 రెట్లు పెరిగాయి. 2004-14 దశాబ్దంలో రూ.4,312 కోట్ల నుండి 2014-24 దశాబ్దంలో రూ.88,319 కోట్లకు పెరిగాయి.

నో కాస్ట్ ఈఎంఐ వల్ల లాభమా..? నష్టమా..? నిపుణులు చెప్పే అసలు సత్యాలివే..!



ప్రస్తుత రోజుల్లో చాలా బ్యాంకులతో పాటు ఆర్థిక సంస్థలు నో కాస్ట్ ఈఎంఐ ఆప్షన్ ద్వారా వినియోగదారులకు రుణాలు మంజూరు చేస్తున్నాయి. అయితే ప్రపంచంలో ఏ వ్యాపారి కూడా నష్టానికి వ్యాపారం చేయాలని అనుకోడు. ఇది చాలా ప్రాథమిక సూత్రం. కానీ ఎలాంటి వడ్డీ లేకుండా బ్యాంకులు నో కాస్ట్ ఈఎంఐ రుణాలు ఎందుకు మంజూరు చేస్తున్నాయి? ఈ రుణాలు తీసుకోవడం వల్ల లాభమా? నష్టమా? అనే విషయాలు చాలా మందికి తెలియదు. నో-కాస్ట్ ఈఎంఐ స్కీమ్స్ ద్వారా స్మార్ట్‌ఫోన్, రిఫ్రిజిరేటర్ వంటి గృహోపకరణాలు ఎక్కువ మంది కొంటున్నారు. గృహోపకరణాలకు ఒకేసారి ఎక్కువ సొమ్ము చెల్లించకుండా తక్కువ డౌన్ పేమెంట్‌తో వస్తువులను సొంతం చేసుకుంటున్నారు. ముఖ్యంగా ఎలాంటి అదనపు వడ్డీ లేకుండా నెలవారీ చెల్లింపులు చేయడానికి సౌకర్యవంతమైన ఎంపికగా చాలా మంది భావిస్తున్నారు. నో కాస్ట్ ఈఎంఐలు క్రెడిట్ బ్యూరోలకు నివేదిస్తారు కాబట్టి ఈ విధానం క్రెడిట్ ప్రొఫైల్‌ను నిర్మించడంలో కూడా సహాయపడుతుంది. అయితే ఈఎంఐ చెల్లింపులతో జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఈఎంఐ మిస్ అయితే వడ్డీ చెల్లించాల్సి రావడంతో పాటు మీ సిబిల్ స్కోర్ పడిపోయే ప్రమాదం ఉంది. అయితే చాలా వరకు నో కాస్ట్ ఈఎంఐకు పడే వడ్డీ వడ్డీని సాధారణంగా విక్రేత, ఓఈఎంలు లేదా ఫైనాన్సింగ్ భాగస్వామి సబ్సిడీ చేస్తారు లేదా ఉత్పత్తి ధరలో పొందుపరుస్తారు. చాలా మంది యువత కొత్తగా క్రెడిట్ కార్డు తీసుకుంటే నో కాస్ట్ ఈఎంఐ వైపు ఆకర్షితులవుతున్నారు. ఎందుకంటే క్రెడిట్ సులభంగా అందుబాటులో ఉండడంతో పాటు సకాలంలో ఈఎంఐలు చెల్లిస్తే క్రెడిట్ స్కోర్‌ను మెరుగు అవుతుంది. కొన్ని సందర్భాల్లో నో కాస్ట్ ఈఎంఐలు ప్రతికూలంగా మారవచ్చు. మీరు తరచుగా వివిధ ప్లాట్‌ఫామ్‌లలో నో-కాస్ట్ ఈఎంఐ ఎంపికలను ఉపయోగిస్తుంటే మీ క్రెడిట్ నివేదికలో మీకు అనేక ఓపెన్ లోన్ ఖాతాలు కనిపించవచ్చు. ఇది మీ క్రెడిట్ నివేదికలో మల్టీ ఓపెన్ క్రెడిట్ లోన్స్‌లా కనిపిస్తాయి. తద్వారా మీ క్రెడిట్ స్కోర్ తగ్గిపోయే ప్రమాదం ఉంది. తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని అంచనా వేసుకుని నో కాస్ట్ ఈఎంఐ తీసుకుంటే లాభమని, ఈఎంఐ చెల్లింపు మిస్ అయితే మాత్రం చాలా నష్టపోవాల్సి వస్తుందని పేర్కొంటున్నారు.

లీగ్ చిన్నదైనా.. ఛాన్స్ పెద్దదే!

చిత్ర పరిశ్రమలో కాంబినేషన్లు అనేవి ఎంతో ఆసక్తికరంగా ఉంటాయి. ముఖ్యంగా సీనియర్ స్టార్ హీరోల సరసన నటించే కథానాయికల ఎంపిక విషయంలో దర్శకులు సరికొత్త ప్రయోగాలు చేస్తుంటారు. ఈ క్రమంలోనే విక్టరీ వెంకటేష్ నటిస్తోన్న -ఆదర్శ కుటుంబం హౌస్ నెంబర్ 47- చిత్రంలో హీరోయిన్ల ఎంపిక అందరినీ ఆశ్చర్య పరుస్తోంది. ఈ సినిమాలో సీనియర్ స్టార్ వెంకీకి జోడీగా -కేజీఎఫ్- ఫేమ్ శ్రీనిధి శెట్టిని ఎంపిక చేయడం, తాజాగా తాజాగా గ్లామరస్ బ్యూటీ నివేదా పేతురాజ్‌ను మరో నాయికగా తీసుకుంటున్నారు? అనేది హాట్ టాపిక్‌గా మారింది. బాక్సాఫీస్ వద్ద ఇండస్ట్రీ హిట్లు కొట్టిన రికార్డు ఉన్నా? శ్రీనిధి శెట్టి టాలీవుడ్‌లో ఇంకా స్టార్ లీగ్‌లోకి పూర్తి స్థాయిలో చేరలేదు. అలాగే నివేదా పేతురాజ్ కూడా వరుసగా మంచి సినిమాలు చేస్తున్నా? టాప్ లీగ్ స్టార్ హీరోయిన్‌గా స్థిరపడటానికి భారీ కమర్షియల్ సక్సెస్ కోసం ఎదురు చూస్తోంది. ఇలాంటి తరుణంలో స్టార్ హీరోయిన్ల రేసులో ఉన్న ఇద్దరు భామలకు కాకుండా వీరిద్దరికీ సీనియర్ స్టార్ - క్రేజీ దర్శకుడి ప్రాజెక్ట్‌లో చోటు దక్కడం ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇద్దరు భామలు ఇప్పటివరకు స్టార్ లీగ్‌లో పూర్తి స్థాయిలో అడుగు పెట్టకపోయినా? విక్టరీ వెంకటేష్ లాంటి సీనియర్ స్టార్‌తో స్క్రీన్ స్పేస్ పంచుకునే అవకాశం రావడం పెద్ద విషయమనే చెప్పాలి. వెంకటేష్ సినిమా అంటే ఒక వర్గానికి మాత్రమే కాకుండా ఫ్యామిలీ ఆడియన్స్ అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. అలాంటి పెద్ద కాన్వాస్ ఉన్న సినిమాలో ప్రధాన నాయికలుగా కనిపించే అవకాశం రావడం తో ఇద్దరి కెరీర్‌కు మైల్‌స్టోన్‌గా నిలిచిపోనుంది. ఆ రకంగా చూస్తే ఈ భామలిద్దరూ చాలా లక్కీ. సాధారణంగా సీనియర్ హీరోల సినిమాల్లో కథానాయికల పాత్రల ప్రాధాన్యత, వారి కెమిస్ట్రీపై ప్రేక్షకులు ప్రత్యేక నిఘా ఉంచుతారు. వెంకటేష్ సరసన వీళ్లిద్దరు ఎలా? సెట్ అవుతారు అనే సందేహాలు కొందరిలో ఉన్నా? దర్శకుడి విజన్ , మేకింగ్ శైలిపై పరిశ్రమకు పూర్తి నమ్మకం ఉంది. నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలతో పాటు, కథను మలుపు తిప్పే బలమైన క్యారెక్టరైజేషన్లు ఉండటంతో ప్రాజెక్ట్ లోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ క్రేజీ ఛాన్స్ ఇద్దరికీ తమ నటనలోని సరికొత్త కోణాన్ని ఆవిష్కరించడానికి అద్భుతమైన వేదిక కానుంది. ఈ సినిమా గనుక ఆశించిన విజయాన్ని సాధిస్తే శ్రీనిధి శెట్టి, నివేదా పేతురాజ్‌ల మార్కెట్ వాల్యూ మరింత పెరుగుతుంది. మిగిలిని సీనియర్ హీరోలకు మంచి ఆప్షన్ అవుతారు.

నటి మృతదేహానికి రెండోసారి పోస్ట్‌మార్టం!

మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో సంచలనం సృష్టించిన 33 ఏళ్ల త్విషా శర్మ మరణం కేసులో మధ్యప్రదేశ్ హైకోర్టు శుక్రవారం ఒక కీలకమైన తీర్పును వెలువరించింది. ఈ కేసులో వాస్తవాలను వెలికితీసేందుకు త్విషా శర్మ భౌతికకాయానికి రెండోసారి పోస్ట్‌మార్టం నిర్వహించడానికి హైకోర్టు అనుమతించింది. ఈసారి అత్యంత పారదర్శకంగా ఢిల్లీకి చెందిన ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఏ.ఐ.ఐ.ఎం.ఎస్) నిపుణులైన వైద్యుల బృందంతో ఈ శవపరీక్ష నిర్వహించాలని ఆదేశించింది. అయితే ఈ పరీక్షను భోపాల్‌లోనే నిర్వహిస్తారని.. ఇందుకోసం దిల్లీ ఎయిమ్స్ వైద్యులను ప్రత్యేక విమానంలో మధ్యప్రదేశ్ రాజధానికి రప్పించనున్నట్లు కోర్టు స్పష్టం చేస్తూ.. ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించింది. ఈ కేసు పూర్వాపరాలను పరిశీలిస్తే... ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాకు చెందిన 33 ఏళ్ల త్విషా శర్మ 12 మే 2026న భోపాల్‌లోని తన అత్తవారి ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మరణించింది. ఈ ఘటనపై త్విషా శర్మ కుటుంబ సభ్యులు అత్తవారింటి వేధింపులే కారణమని... ఆమెను చంపేశారని ఆరోపిస్తున్నారు. దీనికి భిన్నంగా అత్తవారింటి వారు మాత్రం త్విషా డ్రగ్స్ అలవాటు వల్ల మరణించిందని వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో త్విషా శర్మ భర్త సమర్థ్ సింగ్ ఘటన జరిగినప్పటి నుండి పరారీలో ఉండటంతో పోలీసులు అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టడమే కాకుండా.. అతని సమాచారం అందించిన వారికి బహుమతిని కూడా ప్రకటించారు. కాగా సమర్థ్ సింగ్ త్వరలోనే పోలీసుల ముందు లొంగిపోతాడని అతడి తరపు న్యాయవాది పేర్కొన్నారు. త్విషా శర్మ మృతదేహానికి రెండోసారి పోస్ట్‌మార్టం నిర్వహించాలంటూ ఆమె కుటుంబ సభ్యులు తొలుత దిగువ కోర్టును ఆశ్రయించారు. అయితే జుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ అనుదిత గుప్తా ఈ అభ్యర్థనను తిరస్కరిస్తూ చిన్నచిన్న విధానపరమైన లోపాలను బేస్ చేసుకొని రెండోసారి పోస్ట్‌మార్టంకు ఆదేశించలేమని పేర్కొన్నారు. అంతేకాకుండా.. ప్రస్తుతం త్విషా శర్మ భౌతికకాయాన్ని భోపాల్ ఎయిమ్స్ మార్చురీలో -4 డిగ్రీల సెల్సియస్ వద్ద ఉంచారని సుదీర్ఘకాలం భద్రపరచడానికి -80 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత అవసరమని అలాంటి వసతులు నగరంలో అందుబాటులో లేవని దిగువ కోర్టు వ్యాఖ్యానించింది. దీంతో న్యాయం కోసం మృతురాలి కుటుంబం హైకోర్టును ఆశ్రయించగా అక్కడ వారికి సానుకూల తీర్పు లభించింది. ఈ అనుమానాస్పద మృతి కేసు రోజురోజుకూ క్లిష్టంగా మారుతుండటంతో కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దీనిని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) దర్యాప్తుకు అప్పగించాలని ప్రతిపాదించింది. ఈ మేరకు రాష్ట్ర హోం శాఖ అధికారిక నోటిఫికేషన్‌ను కూడా విడుదల చేసింది. భోపాల్‌లోని కటారా హిల్స్ పోలీస్ స్టేషన్‌లో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్లు 80(2), 85, 3(5) - కట్న నిషేధ చట్టం కింద మరణం కేసును సమగ్రంగా విచారించేందుకు సీబీఐకి బదిలీ చేయడమే సరైన మార్గమని ప్రభుత్వం భావిస్తోంది. హైకోర్టు ఆదేశాల ప్రకారం దిల్లీ ఎయిమ్స్ వైద్యుల బృందం నిర్వహించనున్న ఈ రెండో పోస్ట్‌మార్టం రిపోర్ట్ ఈ కేసులో అత్యంత కీలకం కానుంది. ఒకవైపు ఉన్నత స్థాయి వైద్య బృందం శవపరీక్ష... మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన సీబీఐ విచారణ ద్వారా త్విషా శర్మ మరణం వెనుక ఉన్న అసలు నిజాలు త్వరలోనే వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు.

తారక్ జగమొండి ఎంత మొండోడు అంటే!

పాత్రల కోసం ప్రాణం పెట్టే నటులు చాలా మందే ఉంటారు. కానీ దర్శకుడు అనుకున్న విజన్‌ను స్క్రీన్‌పై తీసుకురావడం కోసం శరీరాన్ని సైతం మైనంలా కరిగించే నటులు కొందరే ఉంటారు. ఆ కోవకే చెందుతారు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న -డ్రాగన్- సినిమా టీజర్‌లో తారక్ సరికొత్త మేకోవర్ చూసి అభిమానులు ఫిదా అయిపోయారు. ఈ లుక్ వెనుక ఉన్న అసలైన కష్టాన్ని, తారక్‌లోని జగమొండితనాన్ని దర్శకుడు ప్రశాంత్ నీల్ తాజాగా పంచుకున్నారు. సాధారణంగా ప్రశాంత్ నీల్ సినిమాల్లో హీరోల క్యారెక్టరైజేషన్ పవర్‌ఫుల్‌గా, రఫ్‌గా ఉంటుంది. ఈ సినిమా కథా నేపథ్యం ప్రకారం తారక్ లుక్ మరింత షార్ప్‌గా, స్లిమ్‌గా ఉండాలని నీల్ భావించారు. ఇందులో భాగంగానే ఎన్టీఆర్‌ను కొంచెం బరువు తగ్గాల్సిందిగా కోరారు నీల్. దర్శకుడు ఒక మాట అడగడమే ఆలస్యం.. తారక్ దాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. తన పాత్రకు వంద శాతం న్యాయం చేయాలనే పట్టుదలతో రంగంలోకి దిగారు. పాత్ర కోసం తారక్ పడ్డ కష్టం అంతా ఇంతా కాదు.

ఈ లుక్ వెనుక ఉన్న అసలైన కష్టాన్ని, తారక్‌లోని జగమొండితనాన్ని దర్శకుడు ప్రశాంత్ నీల్ తాజాగా పంచుకున్నారు.

కఠినమైన డైట్ నియమాలను పాటిస్తూ, జిమ్‌లో గంటల తరబడి శ్రమించారు. నాలుగు నెలల స్వల్ప వ్యవధిలోనే ఏకంగా 15 కిలోల బరువు తగ్గి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ క్రమంలో ఆయన చూపించిన అంకితభావం, క్రమశిక్షణ చూసి చిత్ర యూనిట్ ముక్కున వేలేసుకుంది. డ్రాగన్ టీజర్‌లో కనిపిస్తున్న ఆ షార్ప్ లుక్, ఎనర్జీ వెనుక నాలుగు నెలల సుదీర్ఘ నిరంతర శ్రమ దాగి ఉందనే విషయం వివరాలతో స్పష్టమవుతోంది. అయితే తారక్ ఈ స్థాయిలో బరువు తగ్గడం వెనుక మరో ఆసక్తికర విషయాన్ని కూడా ప్రశాంత్ నీల్ పంచుకున్నారు. క్యారెక్టర్ డిమాండ్ మేరకు తారక్ బాగా స్లిమ్‌గా మారిపోవడంతో? ఆయన వ్యక్తిగత స్టాఫ్‌తో పాటు కొందరు అభిమానులు కూడా లోలోపల దర్శకుడిని తిట్టుకున్నారట. అంతలా ఉన్న హీరోను ఇలా మార్చేశారేంటి అని వారు భావించారట. కానీ ఇప్పుడు స్క్రీన్‌పై తారక్ లుక్‌కు వస్తోన్న భారీ రెస్పాన్స్ చూశాక ఆ తిట్లే ప్రశంసలుగా మారిపోయాయని నీల్ నవ్వేసారు. నటుడిగా ఎన్టీఆర్ ప్రతిభ గురించి అందరికీ తెలిసిందే. కానీ క్యారెక్టర్ కోసం ఇంతలా కష్టపడే మొండి నటుడిని తాను ఎక్కడా చూడలేదని ప్రశాంత్ నీల్ తారక్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. తారక్ లాంటి జగమొండి నటుడు దొరకడం ఏ దర్శకుడికైనా అదృష్టమని ఆయన చూపించే ఈ డెడికేషనే సినిమాను మరో స్థాయికి తీసుకెళ్తుందని నీల్ అభిప్రాయపడ్డారు. దర్శకుడి నమ్మకాన్ని నిలబెట్టడం కోసం ఎంతటి రిస్క్ అయినా తీసుకోవడానికి తారక్ సిద్ధపడతారని ఈ సంఘటన మరోసారి నిరూపించింది. సరికొత్త మేకోవర్ డ్రాగన్ సినిమాపై అంచనాలను స్కై హైకి తీసుకెళ్లింది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రంలో తారక్ మునుపెన్నడూ లేని సరికొత్త గెటప్‌లో, ఊరమాస్ అవతారంలో కనిపించబోతున్నారని టీజర్ తో అర్థమైంది. పాత్ర కోసం హీరో పడ్డ జగమొండి కష్టం థియేటర్లలో ప్రేక్షకులకు ఏ స్థాయి పూనకాలను తెప్పిస్తుందో చూడాలి.

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ లేటెస్ట్ మూవీ పెద్ది చుట్టూ రోజుకో ఆసక్తికరమైన వార్త బయటకు వస్తూనే ఉంది. బుచ్చిబాబు సన డైరెక్షన్ లో వస్తున్న ఈ విలేజ్ స్పోర్ట్స్ డ్రామాలో చరణ్ క్రాస్ పవర్ఫుల్ మాస్ అథ్లెట్ గా కనిపించబోతున్న విషయం తెలిసిందే. ఈ క్యారెక్టర్ కోసం ఆయన మేకోవర్ ఎలా ఉండబోతోంది అనే క్యూరియాసిటీ అందరిలోనూ ఉంది. లేటెస్ట్ గా ఈ సినిమా యాక్షన్ ఎపిసోడ్స్ కు సంబంధించి ఫైట్ మాస్టర్ నబకాంత్ పంచుకున్న ఒక ఇంట్రెస్టింగ్ ఇన్సిడెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ గా మారింది. సినిమాలో ఒక భారీ కుస్తీ ఫైట్ సీక్వెన్స్ ప్లాన్ చేశారు మేకర్స్. ఈ ఫైట్ కోసం ఏకంగా నిజమైన మల్లయోధులను రంగంలోకి దించారు. వాళ్ళంతా చూడటానికి చాలా భారీ కాయంతో భయపెట్టేలా ఉన్నారట. అదే సమయంలో చరణ్ పైన ఒక టవల్ కప్పుకుని చాలా క్యాజువల్ గా, నార్మల్ గా రింగ్ లోకి ఎంట్రీ ఇచ్చారు. తీరా ఫైట్ మొదలయ్యే ముందు ఆ టవల్ తీసి పక్కన పడేయగానే, చరణ్ ఫిజిక్ చూసి ఎదురుగా ఉన్న ఆ రియల్ ఫైటర్స్ సైతం ఒక్కసారిగా షాక్ అయ్యారని నబకాంత్ వెల్లడించారు. ఒక కమర్షియల్ సినిమాలో విలన్లను హీరో ఈజీగా కొట్టేయడం మనం చూస్తూనే ఉంటాం. కానీ ఒక పక్కా స్పోర్ట్స్ డ్రామాలో నిజమైన అథ్లెట్స్ ముందు నిలబడి ఫైట్ చేయాలంటే, ఆ క్యారెక్టర్ కు ఒక అథెంటిసిటీ తీసుకురావడం చాలా కష్టం. తెర మీద ఫేక్ గా బాడీలు చూపిస్తే ఈ జనరేషన్ ఆడియన్స్ ఇట్టే కనిపెట్టేస్తారు. అందుకే రియల్ ఫైటర్స్ కు ఏమాత్రం తీసిపోని విధంగా చరణ్ తన బాడీని మార్చుకున్న తీరు ఈ సినిమాకు మేజర్ హైలైట్ కాబోతోందని అర్థమవుతోంది. ~ాశ్రీంశీ =ఘుూ - తారక్ జగమొండి..ఎంత మొండోడు అంటే! ~ాఞజవతీఅంవఎవత్ క్యారెక్టర్ డిమాండ్ చేస్తే ప్రాణం పెట్టి పనిచేయడం చరణ్ కు కొత్తేమీ కాదు. గతంలో వచ్చిన ధృవ, ఆర్ఆర్ఆర్ సినిమాల్లో ఆయన ఫిజికల్ ట్రాన్స్ ఫార్మేషన్ ఏ రేంజ్ లో ఉందో చూశాం. ఇప్పుడు పెద్ది కోసం కూడా అదే స్థాయిలో కష్టపడ్డారు. కేవలం జిమ్ లో కండలు పెంచడం కాకుండా, ఒక మల్లయోధుడికి ఉండే మొండితనం, ఆ రస్టిక్ లుక్ తీసుకురావడానికి చరణ్ తెర వెనుక చాలా గ్రౌండ్ వర్క్ చేశారు. ఆ కష్టమే ఇప్పుడు సెట్స్ లో ఉన్న ఫైటర్స్ ను సైతం ఆశ్చర్యపరిచేలా చేసిందట. దర్శకుడు బుచ్చిబాబు తన సినిమాల్లో రియాలిటీకి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. గాల్లో ఎగిరి తన్నే ఫైట్స్ కాకుండా, మట్టిలో జరిగే రియల్ కుస్తీ పోరాటాలను ఆయన డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఇలాంటి రా అండ్ రస్టిక్ యాక్షన్ సీన్స్ తెరమీద పండితే వచ్చే ఇంపాక్ట్ మామూలుగా ఉండదు. బాడీ లాంగ్వేజ్ నుంచి ఎక్స్ ప్రెషన్స్ వరకు ప్రతి చిన్న డీటైలింగ్ మీద శ్రద్ధ పెట్టడం వల్లే ఆ కుస్తీ సీక్వెన్స్ అంత అద్భుతంగా వచ్చిందని యూనిట్ సభ్యులు చెబుతున్నారు. ప్రేక్షకులకు ఇదొక కొత్త సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది అనడంలో సందేహం లేదు.



పెద్ది.. గూస్ బంప్స్ మూమెంట్!

Printed and Published and Owned by Dr. K. HARINATHA REDDY on behalf of Abhyudaya Publications, cell : 098483 34101, Printe d at Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940, e-mail: sreechakratelugu@gmail.com.